నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 18, ఆగష్టు 2025 16 పేజీలు





షెడ్ల నిర్మాణం

- వీధి వ్యాపారులకు తప్పని తిప్పలు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు
- వినియోగంలో లేని నిర్మించిన షెడ్లు
- సౌకర్యాలు కల్పించాలని డిమాండ్

# తీర్మానాలకే పరిమితం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జానెడు పొట్ట కోసం జర్రిపోతుల ఆట ఉంటుంటారు. భగవంతుడు మానవజన్మ ఇచ్చినప్పుడు బతకాలంటే ఏదో ఒక పని చేసుకోక తప్పదు. చదువుకున్నవారైతే ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఏదో ఒక ఉద్యోగం చేసుకొని జీవనం సాగిస్తారు. కుటుంబ పరిస్థితులు అనుకూలించక చదువుకోని వారు కూలి పని, వ్యాపారం ఏదో ఒకటి చేసుకుని బతక తప్పదు. కుటుంబ పోషణ, పిల్లలను చదివించి మంచి ప్రయోజకులను చేయాలంటే ఏదో ఒక పని చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. అప్పుడే మానవ జన్మకు సార్ధకత చేకూరుతుంది. ఈ నేపథ్యంలో వీధి వ్యాపారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. రహదారుల పక్కన దుకాణాలను, తోపుడు బండ్లను ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేస్తూ పదోపరక సంపాదించుకుని కుటుంబాలను పోషించుకుంటున్నారు.



2వ పేజీలో..

మున్సిపాలిటీల పరిధిలో వీధి వ్యాపారుల పరిస్థితి అద్వానంగా తయారయింది. వేసవి కాలంలో ఎండకు ఎండకు వానాకాలంలో వర్షాలకు తడుస్తూ చలికాలంలో గజగజ వణుకుతూ వ్యాపారాలను వీధుల్లో చేయక తప్పడం లేదు.

## ఉజ్వల భవిష్యత్తును నిర్మిద్దాం, కలసి

# ముందుకు సాగుదాం

ఈ ఎల్ వి ఫౌండేషన్ అధినేత భాస్కర్

గట్టుప్పల్, ప్రభాతవార్త

హైదరాబాద్ సమీపంలోని ఒక చిన్న గ్రామం నుంచి నా వినమ్ర ఆరంభం జరిగింది. అక్కడి నుంచి అనేక మంది ఎదుర్కొంటున్న సవాళ్లను నేను దగ్గరగా చూసాను. ఆ అనుభవమే సమానమైన, సమృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించాలనే నా అచంచలమైన సంకల్పానికి పునాది అయింది. 2009లో స్థాపించబడిన నిలిజు బిళివీగిశి రెండు ముఖ్యమైన లక్ష్యాలతో ఏర్పడింది: రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామిగా నిలవడం మరియు ఆ విజయాన్ని సమాజ అభ్యున్నతికి వినియోగించడం. వైవిధ్యమే మా ఎదుగుదలకు మూలస్తంభం. రియల్ ఎస్టేట్‌తో మొదలైన మా ప్రయాణం, విద్య,



16వ పేజీలో..




# చిన్న వాగు వెంట రక్షణ గోడ నిర్మించి పేదలను ఆదుకోవాలి

*పెద్దవూర ఆగస్టు 17 ప్రభాత వార్త*



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ పక్కన చిన్న వాగు వెంట రక్షణ గోడ నిర్మించి పేదలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దవూర మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ లో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సిపిఎం మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, మండల కమిటీ సభ్యులు ఎస్.కె బషీర్, దోరపల్లి మల్లయ్యతో కలిసి సర్వే నిర్వ హించారు. ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో సుమారు 80 కుటుంబాలు పేద వారు నివాసం ఉంటున్నారు. కాలనీ పక్కనే చిన్న వాగు ఉంది. వర్షాలు బాగా కురిసినప్పుడు పెద్దవూర చెరువు అలుగు పోసినప్పుడు కాలనీ ఇండ్లలోకి నీళ్ల చేరి అనేక ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం బిక్కు బిక్కు మంటూ బతకాల్సిన పరిస్థితి ఉంటుంది. గతంలో వరదలు వచ్చినప్పుడు కాలనీ మొత్తం ముంపుకు గురై తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైనా వెంటనే సైడ్ వాళ్ల నిర్మించాలని కోరారు. అన్ని బజార్లకు మురికి కాలువలు నిర్మించాలి. స్పెషల్ అధికారులు జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్క రించాలని లేకపోతే ప్రజలను సమీకరించి పోరాడాల్సి వస్తుందని హెచ్చరించారు.

# బుద్ధవనం సందర్శించిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కార్యదర్శి

*నాగార్జునసాగర్. ప్రభాతవార్త ఆగస్టు 17*



నాగార్జున సాగర్ లోని బుద్ధవనాని ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రటరీ( తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి) గుగులోతు రవి కుటుంబ సమేతంగా సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను, ఎత్తిపోతల జలపాతాన్ని, నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించిన అనంతరం బుద్ధవనాన్ని ఆయన సందర్శించారు. బుద్ధ వనములోని బుద్ధ పాదాల వద్ద వందనం సమర్పించిన అనంతరం బుద్ధ చరిత వనం, జాతకవనం, ధ్యాన వనం, స్తూప వనాలను సందర్శించి మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో కొద్దిసేపు ధ్యానం చేశారు. ఈ సందర్భంగా బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ గుగులోతు రవి చే బుద్ధ జ్యోతి వెలిగింపజేసి పంచశీల కండువాలతో సన్మానించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ డ్యాం వివరాలను, నాగార్జునకొండ, బుద్ధవనం చారిత్రక విశేషాలను వివరించారు. వీరితోపాటు రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మహా రుద్ర యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

**నాగార్జునసాగర్: ప్రభాతవార్త ఆగస్టు17** నందికొండ మున్సిపాలిటీ నాగార్జున సాగర్ పైలాన్ కాలనీలోని సాయిబాబా మందిరం లో ఆదివారం నిర్వ హించిన చండీ సహిత మహా రుద్ర యాగంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ శాసన సభ్యులు కొందూరు జయ వీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వీరితోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు రాంబాబు, రామకృష్ణ జంగయ్య,నాగరాజు, స్థానిక సీఐ శ్రీను నాయక్,ఎస్ఐ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి



**నిడమనూరు ప్రభాతవార్త ఆగష్టు 17** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వేంపాడు గ్రామంలో రూ. 2.5 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణంలోనాన్ ఆయకట్టు ప్రాంతంలో విద్యుత్ లో ఓల్టేజీ సమస్యలకు ఆయా గ్రామాల్లో రైతులు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. రైతులు సబ్ స్టేషన్ నిర్మాణానికి అధికారులకు ఎమ్మెల్యేకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, రాష్ట్ర యువ నాయకులు వల్లబ్ రెడ్డి డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస చారి, సబ్ డివిజనల్ ఏ డి ఏ తిరుపతయ్య, నాగేశ్వరరావు, దీప్తి, ఏ ఈ శరత్ కుమార్, సబ్ ఇంజనీర్ వెంకట్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ మారం శ్రీనివాస్, రహీం, మోహన్ రెడ్డి, భిక్షం నందికొండ మట్టారెడ్డి, శంకర్, బుర్రి పరమేష్, సుజయ్, ముంగి శివ మారయ్య, కొండ శ్రీనివాస్ రెడ్డి, ఎర్రబెల్లి శ్రీనివాస్ రెడ్డి, చేకూరు వంశీ, విజయ్ కుమార్ గౌడ్ వెంకట్ రెడ్డి చంద్రశేఖర్, మెరుగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న చలకుర్తి చిన్నారులు

*పెద్దవూర ఆగస్టు 17 ప్రభాతవార్త*



హైదరాబాద్ నందు ఆదివారం నిర్వహించిన ఇండో నేపాల్ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ నందు పాతనబోయిన విహాస్ కరాటే విభాగంలో మొదటి స్థానంలో బంగారు పతకం సాధించారు. పాతనబోయిన సుదీక్ష రెండో స్థానంలో వెండి పతకం సాధించారు . ఈ టోర్నమెంట్ టోర్నమెంట్ నందు ఇండియా, నేపాల్ ఇరు దేశాలకు చెందిన పలువురు కరాటే క్రీడా ారులు పాల్గొన్నారు. క్రీడల పట్ల ఆసక్తితో టోర్నమెంట్ ఏదైనా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న ప్రతి టోర్నమెంట్ లో బంగారు పతకాలు సాధిస్తూ అక్క, తమ్ముళ్లు ఇరువురు తిరుగులేని మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులుగా చిన్నతనంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తూ ఉన్నారు. గతంలో ఊటీ, వైజాగ్, హైదరాబాద్ నందు జరిగిన పలు అంతర్జాతీయ టోర్నమెంట్లలో బంగారు పతకాలు సాధించి పలువురి ప్రముఖుల ప్రశంసలు పొందారు. దీంతో అక్క, తమ్ముళ్లు అంతర్జాతీయ స్థాయిలో రాణించడం పట్ల గ్రామస్తులు పలువురు అభినందనలు తెలిపారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 17:** హాలియా లక్ష్మీ ్మ నరసింహ ఫంక్షన్ హాల్ నందు హాలియా పట్టణానికి చెందిన అక్షయ స్కూల్ డైరెక్టర్ కుర్ర బిక్షపతి యాదవ్ కరుణ కుమారుడు చంద్రకాంత్ యాదవ్ సంధ్య వివాహ మహోత్స వానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం సాగర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, నందికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, బడుగుల నరేందర్ యాదవ్, చంద్రశేకర్ యాదవ్,మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



**డిండి, ఆగస్టు 17, ప్రభాతవార్త,** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెంది వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. ప్రమాదానికి సంబంధించి సిహెచ్ బాలకృష్ణ అందించిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం చెరుకుపల్లి గ్రామానికి చెందిన ముడీ శ్రీను, ముడీ రాములు అను ఇద్దరి వ్యక్తులు వారి పనుల నిమిత్తం బొల్లనపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా సరిగ్గా పెద్ద తండా గ్రామ సమీపంలో కి వచ్చేసరికి వారికి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ను ఒక పక్క నుంచి ఢీకొనగా వెనక కూర్చున్నటువంటి ముడి రాములు (58) అనే వ్యక్తి తలకు బలమైన గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందారు. ముడి శ్రీను అను వ్యక్తికి కూడా బలమైన రక్త గాయాలు కాగా అతని చికిత్స నిమిత్తం మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు మృతుని కుమారుడు ముడి శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ తెలిపారు.

# కుక్కల దాడిలో పలువురికీ గాయాలు

*నల్లగొండ ప్రభాత వార్త ఆగస్టు 17 :*

నేడు నల్గొండ మాజీ నల్లగొండ జిల్లా కేంద్రంలో కుక్కల దాడ్ల పలువురు తీవ్ర గాయాలు పాలయ్యారు. అందులో ఓ మహిళకు తీవ్ర గాయాలు కాయడంతో పాటు పలువురు యువకులకు గాయాలయ్యాయి. గాయాలైన వారిని జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుక్కలు దాడిలో గాయాలైన వారికి ఆసుపత్రి వైద్యులు సిబ్బంది సేవలందిస్తున్నారు. నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గిరికబావి గూడెం నల్గొండ 13వ వార్డులో పందుల శ్రీదేవిని ఇంటి ముందుకు కుక్క వచ్చి దాడి చేసి విపరీతంగా కుక్క కరవడంతో పేగులు బయటికివచ్చి తీవ్ర గాయాలయ్యాయి. ఆమెకు సీరియస్ గా ఉండడంతో ఇక్కడ డాక్టర్లు కాదనడంతో హుటాహుటిన హైద్రాబాద్ యశోద ఆసుపత్రికి తీసుకెళ్లారు అక్కడ ఆపరేషన్ చేసినారు ప్రస్తుతం ఆమె యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. మరో సంఘటనలో..కాలనీకి సంబంధించిన చిన్న బాలుడు ఇంటిముందు ఆడుకుంటుండగా విహాన్, వీరేశంలను కూడా కుక్క కరవడంతో వాళ్ళ కూడా నల్గొండ గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. వారిని పరామర్శించి డాక్టర్ల తో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించవలసిందిగా డాక్టర్లను కోరారు. వీధి కుక్కల వల్ల చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు, ఇబ్బంది పడుతున్నారని వెంటనే మున్సిపాలిటీ వారు.. పట్టణం నుండి వీధి కుక్కలను తరలించవలసిందిగా డిమాండ్ చేశారు. వారి వెంట నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైది రెడ్డి, వార్డు మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ రామ్ రెడ్డి తదితరులున్నారు.

# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మైల నరసింహ



**చిట్యాల రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నల్గొండ జిల్లా కమిటీలో చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన మైల నరసింహకు చోటు లభించింది. పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ఆదివారం ప్రకటించిన నూతన కమిటీలో ఆయనను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన నరసింహ చిన్ననాటి నుంచే స్వయంసేవక్గా పనిచేశారు. విద్యార్థి దశలో ఏబీవీపీలో కళాశాల కార్యదర్శి, నల్లగొండ జిల్లా కో కన్వీనర్, వరంగల్ జిల్లా, భాగ్యనగర్ ప్రాంతాల్లో విభాగ్ సంఘటన కార్యదర్శిగా ఆరేళ్లు బాధ్యతలు నిర్వహించారు. అనంతరం బీజేవైఎంలో నల్లగొండ పార్లమెంట్ జోనల్ ఇన్చార్జ్గా, జనగామ జిల్లా ఇన్చార్జ్గా పనిచేశారు. ప్రస్తుతం నకిరేకల్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ పదవిలో కొనసాగుతున్నారు. తన నియామకంపై నరసింహ స్పందిస్తూ పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి క్షేత్రస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. పార్టీ సిద్ధాంతాలు, విధానాలకు కట్టుబడి కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేలా సమాయత్తం చేస్తాం అని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శిథిలమైన ఇండ్లు భయం గుప్పెట్లో ఎస్సీ కాలనీ వాసులు

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కాలనీ వాసులు వేడుకోలు

అనంతగిరి ,ఆగస్టు 17, ప్రభాతవార్త:





మండలంలోని పాలవరం గ్రామంలోని ఎస్సీ కాలనీ ఇళ్లు శిథిలావస్థకు చేరాయని.ఇక్కడ నివసించే ప్రజలు ప్రతి క్షణం భయం గుప్పెట్లో జీవితాలు గడుపుతున్న పట్టించుకునే నాధుడు కరువాయాడని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పక్క ఇండ్లను నిర్మించి గిరిజనులు ఆదుకోవాలని కాలనీవాసులు వాపోయారు.ఆదివారం కాలనీ వాసులు విలేకరులతో మాట్లాడుతూ అనంత గిరి మండలం పాలవరం గ్రామ ఎస్సీ కాలనీలలో గత 30 40 ఏళ్ల క్రితం ఎన్టీఆర్,వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంల్లో నిర్మించిన ఇళ్లు శిథిలావస్థకు చేయరాయన్నారు.కాలనీలలో నివసించే ప్రజలు తరచుగా వర్షాలు,ఇతర వాతావరణ పరిస్థితుల కారణంగా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు.కొన్ని సందర్భాల్లో ఇంటి పైకప్పు పెచ్చులు ఊడిపడి ప్రమాదాల భారిన పడిన ఘటనలు ఉన్నాయన్నారు. వర్షాకాలం వచ్చిందంటే బంధువుల ఇండ్లల్లో తల దాచుకుంటున్నా సందర్భాలు ఉన్నాయనీ. పేదలకు కూడు గూడు గుడ్డ అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖ ద్వారా ఎస్సీ కాలనీ వాసులకు పక్కా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ వస్తాయేమోని ఎదురుచూసిన నిరాశ మిగిలిందని.ఈ ప్రభుత్వము స్పందించి తక్షణమే కనీస సౌకర్యాలు కల్పించి ఎస్సీ కాలనీ వాసులకు పక్క ఇండ్లను నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

## బహుదొడ్డి స్వరాజ్యం ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ములకలపల్లి రాములు

మునగాల, ఆగస్టు 17, ప్రభాతవార్త:




మండల పరిధిలోని కొక్కిరేణిలో సిపిఎం పార్టీ నాయకురాలు బహుదొడ్డి రామారావు సతీమణి బహుదొడ్డి స్వరాజ్యం ఆశయ సాధన కోసం కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. ఆదివారం కొక్కిరేణి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆమె అంతిమయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ దగ్గర ఆమె చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం తదానం తరం జరిగిన పోరాటంలో కొక్కిరేణి గ్రామం ప్రముఖమైన పాత్ర పోషించిం దని వారన్నారు కొక్కిరేణి గ్రామంలో ధనిక రైతు కుటుంబానికి చెందిన బహుదొడ్డి.స్వరాజ్యం సిపిఎం పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఆయన కొనియాడారు. బహుదొడ్డి రామారావు కుటుంబం పైన అనేక రకాల నిర్బంధాలు జరిగినప్పటికీ పార్టీ అభివృద్ధి కోసం మొక్కవోని ధైర్యంతో కృషి చేశారని అన్నారు. బహుదొడ్డి స్వరాజ్యం కొక్కిరేణి గ్రామ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే .సైదా, మిట్ట కడుపుల ముత్యాలు వట్టెపు సైదులు సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు ,కొక్కిరేణి మాజీ సర్పంచ్ రావులపెంట. వెంకన్న , మాజీ ఉపసర్పంచ్ రావులపెంట. బ్రహ్మం, సిపిఎం మండల కమిటీ సభ్యులు రేఖ. లింగయ్య సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ .సాంబయ్య , ములకలపల్లి .సైదులు వట్టెపు. చిన్న సైదులు, మామిడి. గురుమూర్తి, మామిడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు మృతికి సంతాపం

నడిగూడెం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వల్లపు వెంకన్న మృతి చెందటతో ఆయన మృతదేహంపై పార్టీ కండవా కప్పి పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి ఎనలేనిది అన్నారు.పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలన్నారు. అభ్యర్థుల గెలుపుకు కార్యకర్తలు చేస్తున్న కృషి గొప్పదన్నారు. వెంకన్న కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను ,మాజీ ఎంపీటీసీ గుండు శ్రీను , మాజీ వార్డ్ మెంబర్లు వల్లపు శీను, వల్లెపు శ్రీను నాయకులు వల్లపు భూపాల్ ,ఉపతల శ్రీను, పెద్ద తిరుమలి, కుంజ మురళి ,సందీప్, శ్రీకాంత్, శేఖర్, మహేష్ చంటి, సత్యం ,వీరబాబు, వీరస్వామి, నాగరాజు తదితరు నివాళులర్పించారు.

## దోమల నివారణ మందు పిచికారి

నడిగూడెం,ఆగస్టు 17, ప్రభాతవార్త:



నడిగూడెంలోని మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో బాలికలకు వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగింది.గురుకుల పాఠశాల హాస్టల్ పాఠ శాలలోని అన్ని గదులకు టాయిలెట్స్ కు ఆల్ఫా సైఫర్ మెత్రీన్ మందును దోమలు రాకుండా పిచికారి చేయడం జరిగింది. ఈ సందర్భంగా పల్లెదవాఖానా డాక్టర్ హరినాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. జ్వరం వచ్చినట్లయితే అన్ని రకాల పరీక్షలు మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వర్షాలు కురుస్తు న్నందున జ్వరాలు వచ్చే అవకాశం ఉండడంతో జాగ్రత్తలు తీసుకోవాల న్నారు.దోమలు పుట్టకుండా చూసుకోవాలన్నారు. వర్షాల తో ఇండ్ల మధ్య ప్రవహించిన నీరు నిలువ ఉండడం వలన దోమల ద్వారా వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున నీరు నిలువకు లేకుండా చూసుకోవాలని అన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని,వేడి వేడి ఆహార పదార్థాలు మాత్ర మే తీసుకోవాలని అన్నారు.ఇంటింటి జ్వరాల సర్వే నిర్వహిస్తున్నామని, జ్వరం ఉన్నవారు ఆశా కార్యకర్తలకు కానీ, వైద్య సిబ్బందికి తెలియజేసి పరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. వాణి, పల్లెదవాఖాన డాక్టర్ హరినాథ్, సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్ఎంలు సుజాత, రాధ, ఆశాలు సైదమ్మ, సునిత, లక్ష్మి, స్ప్రేయింగ్ వర్కర్ శ్రీను, స్టాఫ్ నర్స్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా మడేలయ్యా స్వామి జల బిందెల ఊరేగింపు

మునగాల,ఆగస్టు 17, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో దేవాలయ నిర్మాణ కమిటీ లో భాగంగా రజక సంఘం ఆధ్వర్యంలో జల బిందెల ఊరేగింపు ప్రదర్శన అంగరంగ వైభవంగా నిర్వహించారు. రజకుల కుల దైవం సీతాలమ్మ సమేత సమేతమడేలయ్యా స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి రజక ఆడపడుచులు తలపై జల బిందెలు పెట్టుకొని, డప్పు సప్పులు మేళతాళాల ఊరేగింపుల నడుమ ఉత్సాహంగా గ్రామ పురవీధుల్లో ప్రదర్శన చేశారు. గ్రామంలోని చెరువు గట్టు నందు నూతనంగా నిర్మాణం చేసుకున్న మడేలయ్య స్వామి దేవాలయానికి చేరుకొని నూతనంగా ప్రతిష్టించనున్న సీతాలమ్మ ,మడేలయ్యా, పోతురాజు స్వామి విగ్రహాలకు జల బిందెల నీళ్లతో జలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఆదివారం ఉదయం నూతన దేవాలయ ప్రాంగణంలో పురోహితులు వారణాసి బుజ్జి రామయ్య శాస్త్రి, వారణాసి కిషోర్ శాస్త్రి ల ఆధ్వర్యంలో గణపతి పూజ, హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు ముక్కోళ్ల వెంకటేశ్వర్లరావు, దేవాలయ కమిటీ అధ్యక్షులు తంగేళ్ల నాగేశ్వరరావు, దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు రజక సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ప్రమాదకరంగా విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్

నడిగూడెం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



మండలంలోని బృందావనపురం గ్రామం ముందున్న రహదారి పక్కన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా తయారైంది. గద్దెపై ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫార్మర్ కింద పడే విధంగా ఉంది. రాళ్లతో ఏర్పాటు చేసిన గద్దె దెబ్బతిని కూలేందుకు సిద్ధంగా ఉంది. ప్రమాదము చోటు చేసుకోక ముందే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. అంతేకాకుండా ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ట్రాన్స్ఫార్మర్ కు ఫెన్సింగ్ లేకపోవడంతో పలు జంతువులు వచ్చి తగిలితే విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటాయి అన్నారు.

## బహుదొడ్డి స్వరాజ్యం మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే సంతాపం

మునగాల, ఆగస్టు 17 ,ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొక్కిరేణి చెందిన బహుదొడ్డి రామారావు సతీమణి బహుదొడ్డి స్వరాజ్యం ( 80) మృతి పట్ల కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ వారి కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పేదల అభ్యున్న తికి వారి వంతుగా కృషి చేశారన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఆస్తులను లెక్కచేయకుండా ప్రజల కోసం పనిచేశా ర్నారు.గ్రామంలో వారి కుటుంబం కమ్యూ నిస్టు భావజాలంతో పనిచేసి గ్రామ ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నా రన్నారు. అనంతరం స్వరాజ్యం మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో తోగరు. రమేష్, మేదర మే ట్ల వెంకటేశ్వరావు,కట్టా సతీష్,పోటు పుల్లయ్య,పోటు వెంకర రామయ్య, మాజీ సర్పంచ్ కమల్ల రత్నం రాజు మలిరెడ్డి. ప్రతాప్ రెడ్డి,గవిని. శ్రీనివాస్ యాదవ్ ఉడుం. కృష్ణ శ్రీకాంత్ దాసరి .వినోద్, కన్న బోయిన మంగయ్య, పిల్లోట్ల సైదులు,రావులపెంట్ల, చిన్న సైదులు బ్రాహ్మమ్మం,యర్రం కృష్ణ రెడ్డి, యర్రం వెంక్కన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

నడిగూడెం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



మండలంలోని ఎకలాస్ఖాన్ పేట గ్రామంలో ఆదివారము బోనాల పండుగ అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గ్రామస్తులు బోనాలను ఎత్తుకొని గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. పిల్లలు పెద్దలు ఈ పండుగలో పాల్గొన్నారు. బోనాలతో ప్రదర్శనగా ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు మంచిగా కురవాలని పంటలు బాగా పండాలని వేడుకున్నారు. కుండలను పలు రకాల రంగులతో ఆకర్షణీయంగా అలంకరించి నెత్తిన పెట్టుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొడ్డి మానస నరసింహారావు, నాయకులు సురేష్ ప్రసాద్, వెంకన్న, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరీశుడి దివ్యక్షేత్రంలో భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట ఆగష్టు 17 ప్రభాతవార్త :






వరుస సెలవుల నేపథ్యంలో యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో భక్తులరద్దీ నెలకొంది ధర్మదర్శనం మూడు గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనం గంట సమయం పడుతోందని భక్తులు తెలిపారు. శ్రావణమాసం చివరి వారం కావడంతో ఆలయంలో వివిధ ఆర్జిత సేవలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. యాదగిరిగుట్ట కొండపైన భక్తులతో ఆలయా పరిసరాలన్ని కిటకిటలాడాయి. దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయశాల, సత్యనారాయణ స్వామి వ్రతమండపం, కొండ క్రింద విష్ణుపుష్కరణి, కారుపార్కింగ్ బస్టాండు లలో భక్తుల సందడి నెలకొంది. ఆలయానికి వెళ్ళే ముందు, ఆలయ వెబ్ సైట్ లో భక్తుల రద్దీ, దర్శన సమయాల గురించి వివరాలు ఎప్పటి కప్పుడు చూసే విధంగా వెసులుబాటు ఆలయ అధికారులు కల్పించారు.

## మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు

మోటకొండూర్, ఆగస్టు 17, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శ్రీ నేత్రాలయ కంటి ఆసుపత్రి ,లేజర్ సెంటర్ ను వారి సౌజన్యంతో ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భుమాండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరము ఆదివారం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పట్టణ, పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తడ పాండురంగం గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, కొల్లూరు యాదగిరి, ఓయూ జెఏసి నాయకులు కంకల ఎలెందర్, కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్దులు, మాజీ ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేష్ గౌడ్ ,కొరటి కంటి భాస్కర్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు, ఆలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, బాల, సిద్దులు, భూమండ్ల ఐలయ్య, రేగు యాదగిరి, గ్రామ ప్రజలు తదితరు లు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్

తుర్కపల్లి, ఆగస్టు17, ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో పలు కుటుంబాలను మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకరి సెట్టయ్య, కోదూరి రాజు లకు ఇటీవల కాలు శస్త్ర చికిత్స కావడంతో వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ సర్పంచులు హరినాయక్, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మేడిపల్లి రాజు, ధరావత్ బన్నీ, అశోక్, ప్రవీణ్, బానోతు భాస్కర్ నాయక్ ,జూకంటి శ్రీకాంత్ , నూతనకంటి ఆంజనేయులు, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అందని యూనిఫామ్

నడిగూడెం, ఆగస్టు 17,ప్రభాతవార్త:

విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు మాసాలు గడిచింది. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పున ప్రారంభం సమయంలో విద్యార్థులకు ఒక జత యూనిఫామ్ అందించారు. రెండవ జత యూనిఫామ్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నేటికీ ఇవ్వలేదు. ఈ నెలలో రెండవ జత అందించాలి. వస్త్రం రావడంలో జాప్యం జరగడంతో కుట్టించడం ఆలస్యమైందని అధికారులు తెలిపారు. జిల్లాలో 950 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 49వేల 374 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఆగస్టు 15 నాటికి రెండవ జత యూనిఫామ్ పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ ఒక్క జత యూనిఫామ్ తోనే విద్యార్థులు సరిపెట్టుకుంటున్నారు. ఉన్న ఒక్క జత యూనిఫామ్ ను రాత్రి సమయంలో ఉతుక్కొని మరుసటి రోజు ఉదయం అదే యూనిఫామ్ వేసుకుని పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. తప్పని పరిస్థితుల్లో కొందరు విద్యార్థులు సివిల్ డ్రెస్ లోనే వస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం బడిబాట ద్వారా కొత్తగా విద్యార్థులు పాఠశాలల్లో చేరారు. వారు ఐదువేలకు పైగా ఉన్నారు. కొత్త విద్యార్థులకు నేటికీ యూనిఫామ్ అందలేదు. విద్యార్థులందరికీ యూనిఫాం అందించాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## రాజపేటలో అక్రమమద్యం విక్రేత పట్టివేత

రాజపేట, ఆగస్టు 17,ప్రభాతవార్త :

రాజపేట పోలీసు అధికారులు శుక్రవారం నాడు దాడి చేసి ప్రభుత్వ అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం, రాజపేట పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఎఎస్ఐ జి. ప్రభాకర్ నాయుడు నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బంది, రెండు మధ్యవర్తులతో కలిసి నెహ్రూనగర్ కాలనీలో దాడి జరిపారు. అక్కడ ఓ వ్యక్తి అక్రమంగా మద్యం అమ్ముతున్న సమయంలో బండ దత్తాద్రి పట్టుబడ్డాడు. ఆఫీసర్స్ చాయిస్ 90 మి.లీ బాటిళ్లు - 7, ఆఫీసర్స్ చాయిస్ క్వార్టర్ బాటిళ్లు - 3, ఇంపీరియల్ బ్లూ 750 మి.లీ బాటిల్ - 1, ఇంపీరియల్ బ్లూ క్వార్టర్ బాటిళ్లు - 2, ఇంపీరియల్ బ్లూ 90 మి.లీ బాటిళ్లు - 3, ఎంసీ డౌల్స్ 90 మి.లీ బాటిల్ - 1, కింగ్‌ఫిషర్ బీరు బాటిళ్లు - 3 పోలీసులు స్వాధీనం చేసుకుని విచారణ చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేలు

తుర్కపల్లి, ఆగస్టు 17 ,ప్రభాత వార్త:



తుర్కపల్లి మండలం ములకలపల్లి మాజీ ఎంపీటీసీ బద్దు నాయక్ కుమారుడి వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్, గొంగిడి సునీత మహేందర్రెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, మాజీ సర్పంచులు హరినాయక్, శ్రీనివాస్ రెడ్డి ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తంతో చిత్రపటాలను గీయించి అభిమానం చాటుకున్న నాయకుడు

ఆలేరు ,ఆగస్టు 17 ప్రభాతవార్త:



ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆలేరు పట్టణ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎండి జమాల్ తన రక్తంతో గొంగిడి దంపతుల చిత్రపటాలను వేయించి తన అభిమానాన్ని చాటుకున్నారు.

## నాలుగు మాసాలుగా అందని వేతనాలు

నడిగూడెం,ఆగస్టు 17,ప్రభాతవార్త:

వైద్యశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న మూడవ ఏఎన్ఎం లకు గత నాలుగు మాసాలుగా వేతనాలు అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న మూడవ ఏఎన్ఎం లకు నెలకు రూ. 27,500 చెల్లిస్తారు. నాలుగు మాసాలుగా అందకపోవడంతో అవస్థలు పడుతున్నారు. అత్యవసర సేవలు అందిస్తూ విధులను చిత్తశుద్ధితో నిర్వహిస్తున్న తమకు నెలవారీగా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా మండలాల్లో వేతనాలపై ఆధారపడి జీవిస్తున్న వారి పరిస్థితి ఇబ్బందిగా మారింది. బకాయి పడ్డ వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

రాజపేట,ఆగస్టు 17, ప్రభాతవార్త :



రాజపేట మండల కేంద్రానికి చెందిన పెంట రామకృష్ణ (42) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం ఎస్సై అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఇంట్లో ఎవరు లేని సమయంలో రేకుల పైకప్పు పైపుకు ఉరేసుకొని చనిపోగా ఆలస్యంగా బయటపడింది. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

మోటకొండూర్, ఆగస్టు 17 ,ప్రభాతవార్త:



పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య చేసుకున్న ఘటన మోటకొండూర్ మండల పరిధిలోని తేర్యాల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే తేర్యాల గ్రామానికి చెందిన కనుకునూరి పవన్ (23) శుక్రవారం మండల సమీపంలో గల రోడ్డు పక్కన పురుగుల మందు సేవించి తన స్నేహితులకు ఫోన్ ద్వారా ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపారు. వెంటనే అతని స్నేహితులు, తల్లిదండ్రులు అక్కడకు చేరుకొని పవన్ ను భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉన్నదని ఎస్సై అశోక్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం చేసి తల్లిదండ్రులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### వ్యవసాయ యూనివర్సిటీ స్థలాన్ని పరిశీలించిన మంత్రి ఉత్తమ్

*పాలకవీడు ఆగష్టు 17 ప్రభాతవార్త*



ఎా ల క ీ డ ఁ ు మండలంగుండ్లపహాడ్ లో వ్యవసాయ యూనివర్సిటీ స్థల ఎంపికకు ప్రభుత్వ భూమిని ఆదివారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అధికారులతో కలిసి రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాదఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు, ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూగుండ్లపహాడ్ భూములకు రహదారి సౌకర్యం ఉందని, సాగు చేయుటకి భూములు అనువుగా ఉన్నాయని , నాగార్జున సాగర్ ఎడుమకాల్వ ద్వారా సాగు నీరు సైతం అందుతుందని వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులకు వివరించారు. మంత్రి వెంట ప్రొఫెసర్ జయ శంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ జానయ్య, డీన్ ఝాన్సీ రాణి, డి ఎస్ ఎ వేణు గోపాల్ రెడ్డి, లింగయ్య, జిల్లా ఎస్ పి కే నరసింహ, ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్లు కమలాకర్, నాగార్జున రెడ్డి, ఎ ఓకళ్యాణచక్రవర్తి మాజీ జిల్లా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్ రెడ్డి. పాలక వీడు మాజీ జెడ్పిటిసి మాలోతు మోతిలాల్ బుజ్జి, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్. నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి. పాలక వీడుకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. ు బెల్లంకొండ నరసింహారావు. నక్క రమాదేవి వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు

# నేడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

**చండూరు,17ఆగష్టు,ప్రభాతవార్త:** పీడితులు,బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన గొప్ప సామాజిక బహుజన విప్లవకారుడు,బహుజనుల ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్. కులమత వర్గ విభేదాలులేని సమాజంకోసం దాదాపు 350ఎండ్ల కిందటే కృషి చేసిన వీరుడు పాపన్నగౌడ్. ఆధిపత్య అగ్రకుల పాలకులు బహుజనులను అణగదొక్కుతున్న ఆరోజుల్లో స్వీయ సైన్యంతో బహుజనుల సంక్షేమంకోసం ,బహుజనుల రాజ్య స్థాపనకోసం బాధ్యత తీసుకున్నారు.పూలేకంటే ముందు సామాజిక న్యాయం అమలు చేసిన గొప్ప విప్లవకారుడు పాపన్నగౌడ్ జాగీర్దార్ల అహంకారాన్ని సంహించలేక ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకొని మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేశారు.పాపన్నగౌడ్‌ను మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ సమకాలీకుడుగా చెబుతారు. వరంగల్ జిల్లా ఖిలాషాపూర్‌లో గౌడ కులంలో పుట్టిన పాపన్న తండ్రి చిన్నతనంలోనే చనిపోగా,తల్లి నర్సమ్మ అన్నీ తానై పెంచింది.ఆయన కల్లుగీత వృత్తిని కొనసాగిస్తూనే, యుక్తవయసులోనే భూస్వాముల,దేశ్‌ముఖ్‌ల దాష్టికాలను సహించలేక మూఢ సాంప్రదాయాలను ఎదిరించి పోరుబాట పట్టాడు.అగ్రకుల అరాచకాలను ఎదిరించడానికి బహుజనుల ఏకం చేయాలనుకుని తన స్నేహితులతో కలిసి చర్చించేవాడు.వాళ్లకు తన మార్గం భవిష్యత్తు కార్యాచరణను వివరించి గెరిల్లా సైన్యాన్ని తయారు చేసి కొల్లగొట్టిన ధనంతో తన సైన్యాన్ని విస్తరింపజేసుకున్నారు.గడీలు,కోటలపై దాడులు ప్రారంభించారు.ఈ నేపథ్యంలో పాపన్న సైన్యం అతితక్కువ సమయంలోనే 12వేలకు చేరింది.శిక్షణ,యుద్ధ నైపుణ్యాలతో ముందుకు అడుగులువేస్తూ చిన్న చిన్న సంస్థానాలు, గడీలపై మెరుపుదాడులు చేసి ఆక్రమించుకుంటూ తన సొంత ఊరు ఖిలాషాపూర్‌ను రాజధానిగా చేసుకుని 1675లో సర్వాయిపేట కేంద్రంగా తన రాజ్యాన్ని స్థాపించి దుర్భేధ్యమైన కోటను నిర్మించారు.పలు ప్రాంతాల్లోని రాజ్యాలను గెలిచాడు.ఎత్తైన గుట్టలను రక్షణ దుర్గాలుగా చేసుకుని శత్రువుల కదలికలు కనిపెట్టేలా కోటలు నిర్మాణాలు చేశాడని చెబుతారు.స్వయం సమృద్ధికోసం ఎన్నో సంస్కరణలు చేసి వ్యవసాయ అభివృద్ధికి చెక్ డ్యాంలను నిర్మించడమే కాకుండా కుల వృత్తులను ప్రోత్స హించారు.ఎల్లమ్మ చెరువు,ఆలయం నిర్మించారు.ఓరుగల్లు,భువనగిరి కోటలను చేజిక్కించుకున్నారు.ఆయన ఒక యోధుడిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. సర్వాయిపేటలో ఆయన కట్టించిన కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి 4.5 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసింది.ఆయన జయంతి,వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది.పాపన్నగౌడ్ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శంగా ఉండేలా ట్యాంకుబండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి నేడు సిఎం రేవంత్‌రెడ్డి,పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్,మంత్రి పొన్నల ప్రభాకర్ నేతృత్వంతో శంకుస్థాపన చేసుకుంటూ, ప్రతి గ్రామంలో ఆయన విగ్రహాలు ఏర్పాటు చేసి చరిత్ర భవిష్యత్ తరానికి తెలిసేలా ప్రభుత్వం కృషి చేస్తుంది.

# మతోన్మాదాన్ని వ్యతిరేకించాలి: బండ శ్రీశైలం

**గట్టుప్పల్,17ఆగష్టు,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ దేశంలో మతోన్మాదాన్ని పెంచుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు,కమ్యూనిస్టు కార్యకర్తలు ఐక్యంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు.ఆదివారం ఆ పార్టీ మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకుడు చాపల మారయ్య అధ్యక్షతన జరిగింది. సోషలిజం,సెక్యులరిజం ఆధారంగా ఏర్పడిన రాజ్యాంగ స్థానంలో మనువాదాన్ని రుద్దే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు



చేయాలని డిమాండ్ చేశారు.అంతంపేట, నామాపురం,శివన్నగూడెం రహదారులు అధ్వా న్నం గా ఉన్నాయని,బిటి రోడ్ల వాగ్దానం నెరవేర్చ లేదని విమర్శించారు.ఇందిరమ్మ ఇళ్ల ళ అర్హు లైన పేదలకు కాకుండా నిబంధనలకు విరుద్ధం గా కేటాయింపులు జరిగాయని ఆరోపిం చారు. మతాన్ని రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకుంటూ ప్రజలను విచ్ఛిన్నం చేస్తున్న మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.ఒకే దేశం,ఒకే మతం,ఒకే భాష పేరుతో ఆర్ఎస్ఎస్ తమ సిద్ధాంతాన్ని రుద్దాలని చూస్తుందన్నారు. సమాజంలో లౌకికవాదాన్ని కాపాడే బాధ్యత అందరిపై ఉందని,అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై సిపిఎం నిరంతరం పోరాడుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కమిటి సభ్యులు చాపల మారయ్య, మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం,కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్,అచ్చిన శ్రీనివాస్, కర్నాటి వెంకటేశం, పెద్దగాని నరసింహ,ఖమ్మం రాములు, విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజి ఎంపిపి రాజుగౌడ్

**మర్రిగూడ,17ఆగష్టు,ప్రభాతవార్త:** మర్రిగూడ మండల కేంద్రంలోని విజయగార్డెన్‌లో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన అంబల్ల యమున యాదయ్యగౌడ్ దంపతుల కుమారుడు గణేష్‌కుమార్‌గౌడ్ వివాహం మర్రిగూడ గ్రామానికి చెందిన చెరుకు అలివేలు యాదయ్యగౌడ్ దంపతుల కుమార్తె కవిత ఆదివారం జరుగగా,మర్రిగూడ మాజీ ఎంపిపి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంత రాజుగౌడ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.అదేవిదంగా మండలకేంద్రంలో



స్థానిక భారతిగార్డెన్‌లో సంకబుడ్డి రాములమ్మ,కీ.శే.నర్సింహయాదవ్ కుమారుడు సంకబుడ్డి నాగరాజుయాదవ్ వివాహం జ్యోతితో జరిగింది.వివాహ కార్యక్రమానికి రాజుగౌడ్ స్థానిక నాయకులతో హాజరై నూతన వధువరులను ఆశీర్వాదించారు.అనంతరం లెంకలపల్లి గ్రామానికి చెందిన కాటం చంద్రమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు చెరకు లింగంగౌడ్,మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మాజీ వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేష్‌గౌడ్,పాక్స్ చైర్మన్ పందుల యాదయ్యగౌడ్,పందుల రాములుగౌడ్, కొంపల్లి నాగరాజుగౌడ్,పంతంగి లక్ష్మిపతి,రాహుల రమేష్,సుంకరి మల్లేష్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊర ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలు

**మర్రిగూడ,17ఆగష్టు,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం గ్రామంలో ఊర ముత్యాలమ్మ బోనాల జాతర ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు సాంప్రదాయంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పిం చారు.మహిళలు బోనాలను ఎత్తుకుని ఊరంతా ఊరేగింపు నిర్వహించగా,యువతులు



నృత్యాలతో పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, పూజా రు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలు సౌఖ్య శాంతులతో, పాడిపం టలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థిం చారు.జాతర సందర్భం గా డప్పుడు వాయిద్యాలు, హరికథలు,జానపద నృత్యాలు ప్రజలను అలరించాయి. గ్రామస్తులు ఉత్సాహంగా ఈ బోనాల జాతరలో పాల్గొన్నారు.




## రాత్రి వేళ్లలో మేకల దొంగలతో జాగ్రత్త

**చండూరు,17ఆగష్టు,ప్రభాతవార్త:**



రాత్రివేళ్లలో మేకల దొంగలు కార్లలో తిరుగుతూ ఇంటిముందు,ఇంటి పరిసర ప్రాంతాల్లో కట్టివేసిన మేకలను,గొర్రెలను దొంగిలిస్తున్నారని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చండూరు ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ్ తెలిపారు.ఆదివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా అనుమానిత వ్యక్తులు మండల పరిధిలో కనిపిస్తే చండూరు పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667736కు,ఎమర్జెన్సీ నెంబర్ 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## బిజెపి కోశాధికారిగా కాసాల జనార్ధన్‌రెడ్డి

**చండూరు,17ఆగష్టు,ప్రభాతవార్త:**



భారతీయ జనతాపార్టీ నల్లగొండ జిల్లా కార్యవర్గంలో చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన కాసాల జనార్ధన్‌రెడ్డిని జిల్లా కోశాధికారిగా నియమించిన సందర్భంగా ఆదివారం ఆయన స్థానికంగా విలేకుల సమావేశంలో మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కోశాధికారిగా నియమించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.గంగిడి మనోహర్‌రెడ్డికి,జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డికి,తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీఅభ్యర్థుల గెలుపుకోసం శక్తివంచనలేకుండా పని చేస్తానని,బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం దిశగా పనిచేస్తూ,నిరంతరం పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని,బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని,రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వివాహ వేడుకకు హాజరైన కర్నాటి



**గట్టుప్పల్,17ఆగష్టు,ప్రభాతవార్త:** గట్టుప్పల్ మాజీ సర్పంచ్ కర్నాటి అశోక్ కుమార్తె వివాహానికి చండూరు మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంల నాయకులు,బంధుమిత్రులు, పాల్గొన్నారు.

## వెల్మకన్నెలో బీరప్ప,పెద్దమ్మ బోనాల ఉత్సవాలు

**గట్టుప్పల్,17ఆగష్టు,ప్రభాతవార్త:**



గట్టుప్పల్ మండలంలోని వెల్మకన్నె గ్రామంలో బీరప్పస్వామి,పెద్దమ్మతల్లికి బోనాల జాతర భక్తి శ్రద్ధలతో ఆదివారం నిర్వహించారు. ఈ ఉత్సవాలకు గ్రామ ప్రజల తోపాటు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.మహిళలు సంప్రదాయ బోనాలలతో ఊరేగింపుగా డప్పు వాయిద్యాలు,నృత్యాలనడుమ ఏ బీరప్పస్వామి,పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామవాతావరణం ఉత్సాహభరితంగా మారింది.పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ,గ్రామ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని,వర్షాలు బాగా కురవాలని,పంటలు బాగుండాలని దేవతలను ప్రార్థించారు.బోనాల సందర్భంగా జానపద కళా రూపాలు,ఆటపాటల ఉత్సవం మరింత ఆకర్షణీయంగా జరిగింది.గ్రామ పెద్దలు, యువత,మహిళలు అందరూ ఏకతాటిపై పాల్గొని ఈ బోనాలను విజయవంతంగా నిర్వహించారు.

# గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

శాలిగౌరారం సిఐ కె.కొండల్ రెడ్డి



**కట్టంగూర్, ఆగస్టు 17, ప్రభాతవార్త,** గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సేవలు ఎంతో అభినందనీయమని శాలిగౌరారం సిఐ కే.కొండల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలం లోని ఈదులూరులో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథి గా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ కొండల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 210 దేశాల్లో ఎక్కడ ఎలాంటి విపత్తులు జరిగిన ముందుండే సేవా సంస్థని లయన్స్ క్లబ్ అని కొనియాడారు. నిస్వార్థంగా సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలను, అవగాహన సదస్సులను, యువ వికాసం వంటి ఎన్నో కార్యక్రమాలను ఏర్పాటు చేయడం పట్ల లయన్స్ క్లబ్ నిర్వాహకులిన్ని ఈ సందర్భంగా సిఐ కొండల్ రెడ్డి అభినందించారు. సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ మాట్లాడుతూ తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఎంతో మంది పేద వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలతో బాధ పడుతున్న వారు క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి కంటి వైద్య శిబిరంలో పాల్గొని చికిత్సలు చేయించుకోవాలని కోరారు. ఈ కంటి వైద్య శిబిరంలో 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి కంటి అద్దాలు, మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా 25 మందికి ఆపరేషన్ చేయడానికి గుర్తించి వారిని సూర్యాపేట ఆసుపత్రి తీసుకువెళ్లారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ మండల శాఖ అధ్యక్షులు చిక్కు శేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా జిఎంటి వెంకటేశ్వరరావు, టి.సి. పటేల్ నరసింహారెడ్డి, జోన్ చైర్ పర్సన్ బుడిగె శ్రీనివాసులు, జిల్లా జిఈటి కోఆర్డినేటర్ ఎర్ర శంభు లింగారెడ్డి, డిసి డెంకల సత్యనారా యణ, మండల ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బసవోజు వినోద్ కుమార్, రాపోలు వెంకటేశ్వర్లు, జెల్లా ఉపేందర్, తవిడబోయిన నరసింహ, నవీన్, నకిరెకంటి శంకర్, కక్కిరేణి నవీన్, పున్న సుందర్, చెరుకు శ్రీను, వైద్య బృందం డాక్టర్ బంగారు స్వాతి, క్యాంప్ ఇన్చార్జి బాణాల వీరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగా పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్

కట్టంగూర్, ఆగస్టు 17, ప్రభాతవార్త,



భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శిగా మండలం లోని ఐటిపాములకు చెందిన పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ ను నియమిస్తూ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ గతంలో కట్టంగూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షునిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఆయన చేసిన పార్టీ సేవకు గుర్తింపుగా జిల్లా కమిటీలో కీలక పదవి దక్కిందని పలువురు బిజెపి నాయ కులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో, నకిరేకల్ నియోజక వర్గంలో, కట్టంగూరు మండలంలో బిజెపి బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, పార్టీ చేపట్టే ప్రతి కార్య క్రమాన్ని దిగ్విజయం చేయుటతోపాటు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలన్నీ ఇంటింటికి తిరిగి వివరించేలా కార్యకర్తలను కార్యోన్ముఖులను చేస్తామని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తన నియమాకానికి కృషి చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నక్రేకంటి మొగిలయ్య, బీజేపీ రాష్ట్ర, నాయకులకు ఈ సందర్భంగా పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# శోకసంద్రంలో కూడా మానవసేవే లక్ష్యంగా నేత్రదానం

నార్కెట్ పల్లి ప్రభాకర్ ఆగస్టు 17

ఇంటి పెద్ద కాలం చేసినప్పటికీ ఆయనని ఎత్తిన విలువలను కొనసాగిస్తూ తనయుడు నేత్రదానం చేసి నలుగురికి ఆదర్శంగా నిలిచారు. మండల విద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న చెరువుగట్టు గ్రామానికి చెందిన కుకట్ల నరసింహ తండ్రి కుకుట్ల బిక్షం రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ విద్యా శాఖ, అనారోగ్యంతో అకాల మరణం చెందారు. మృతి చెందిన కుకుట్ల బిక్షం నేత్రాలను దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ వారిచే స్థాపించబడ్డ ఐ డొనేషన్ సెంటర్ ఆయన కుటుంబ సభ్యులకు పెద్ద కుమారుడు కూకుట్ల నర్సింహ (మండల విద్యాశాఖ అధికారి నార్కట్పల్లి) స్వప్న,చిన్న కుమారుడు అడ్వకేట్ కూకుట్ల రమేష్ డా. జ్యోతి (నల్గొండ),పెద్ద కూతురు పేరం భారతి రామస్వామి, చిన్న కూతురు గోలి అనిత శంకరయ్యలను సంప్రదించి మరణానంతర నేత్రదాన విశిష్టతను వివరించగా, తీవ్ర మనోవేదన లో ఉండి, వర్ణనాతీతమైన బాధాకర సమయంలో కూడా వారు నేత్రదానానికి అంగీకరించారని ఇది నేత్రదానంపై ప్రజలకు ఉన్న అవగాహనకు సూచన అని ట్రస్ట్ చైర్మన్ లయన్ కెవి ప్రసాద్ తెలిపారు.ఇప్పటివరకు తమ సంస్థ ద్వారా 5 పార్థివ దేహ దానాలను మరియు 163 నేత్రదానాలను చేయించుట ద్వారా 326 కంటి



పొరలను సేకరించి 326 మందికి పైగా కార్నియల్ అందులకు కంటిచూపు అందించ గలగటంలో మా వంతు సేవ చేయగలిగామని ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ లయన్ డాక్టర్ హరనాథ్ కడిమి తెలిపారు.ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ నల్గొండ వారి సహకారంతో ఈ సామాజిక సేవా కార్యక్రమాలను తాము చేపడు తున్నామని ప్రజల సహకారం ఎంతో గొప్పగా ఉందని, స్వర్గస్తులైన వారి ఇంట ఎంతో విషాద ఛాయలు ఉన్నప్పటికీ వారంతా ముందుకు వచ్చి నేత్రదానాలు చేయించడంతోపాటు శరీర దానాలు కూడా ఇవ్వటం చాలా గొప్ప విషయమని ట్రస్ట్ మేనేజర్ డాక్టర్ పుల్లారావు తెలిపారు.ఐ డొనేషన్ సెంటర్ సభ్యులు డాక్టర్ నితీష, డాక్టర్ ప్రనూష మాట్లాడుతూ మరణా నంతరం కూడా జీవించి ఉండటం అంటే నేత్రదానం ఒక చక్కటి ఉదాహరణ అని కార్నియా అంధులకు కంటి చూపును ప్రసాదించే ఈ గొప్ప కార్యక్రమానికి ముందుకు వస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. ఒకరి నేత్రదానం ఇద్దరు నుండి నలుగురు కార్నియల్ అంధులకు కంటి చూపుని ఇవ్వటమే కాకుండా ఆ కుటుంబంలో సంతోషా లను నింపుతుందని కులం, మతం భేదం లేకుండా, ఈ కుటుంబాల వారికి, ఆ నేత్రదాత భగవంతుడిగా మారతారని ఐ డొనేషన్ సెంటర్ సోషల్ మీడియా ఇంపాక్ట్ లీడర్ ఏచూరి శైలజ తెలిపారు.నేత్రదాతలకు అవసరమయ్యే ఫ్రీజర్ బాక్స్ ను అలానే పార్థివ దేహాన్ని తరలించే అంబులెన్స్ ను ఎల్ వి సేవా సంస్థ ద్వారా ఉచితంగా అందిస్తున్నామని సంస్థ వ్యవస్థాపకులు ఎల్ వి కుమార్ గారు తెలిపారు. నేత్రదాతలకు, ఐ బ్యాంక్ టెక్నీషియన్ బచ్చల కూర జానీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ దామర యాదయ్య, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, కోశాధికారి డాక్టర్ కొనకంచి విజయ కుమార్, మరియు వివిధ డాక్టర్లు తదితరులు ధన్య వాదాలు తెలిపారు. నేత్రదానం అవయవ దానం పై అవగాహన కొరకు తమ కోఆర్డినేటర్ లు కోట సరిత ను 9640807775 లేదా చంద్రశేఖర్ చిరునోముల ను 9948143299 నెంబర్ల వద్ద సంప్రదించాలని తెలిపారు.

## వట్టిమర్తిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**చిట్యాల రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యాదవ యువకులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టేందుకు పోటీపడ్డారు. చివరికి మేడబోయిన నారాయణ కుమారుడు మేడబోయిన సైదులు యాదవ్ ఉట్టి కొట్టి విజేతగా నిలిచాడు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి, యాదవ సంఘం నాయకులు సైదులను అభినందించి సన్మానం చేశారు.




## కొర్లపహాడ్ టోల్గేట్ వద్ద వాహనాలు రద్దీ

ప్రభాత వార్త కేతేపల్లి ఆగస్టు 17



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం లోని హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి 65 కొర్లపహాడ్ టోల్గేట్ వద్ద ఆదివారం మధ్యాహ్నం నుంచి వాహనాల రద్దీ పెరిగింది, కొన్ని రోజులుగా వరుస సెలవు రావడంతో హైదరాబాద్ నుంచి గ్రామాలకు ప్రయాణమైన వాహన దారులు ఆదివారం మధ్యాహ్నం నుంచి హైదరాబాదుకు తిరిగి ప్రయాణం చేస్తున్నారు, ఈ క్రమంలో కొర్లపహాడ్ టోల్గేట్ వద్ద వాహనాలు భారీగా పెరిగాయి, వాహనాల రద్దీ సమయంలో క్యూలైన్లు పెంచాలని వాహనదారులు కోరుచున్నారు, టోల్ గేట్ల వద్ద ఎక్కువ సమయం వృధా అవుతుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,

## గురుమూర్తి నేతకు నివాళులర్పించిన దైద రవీందర్

ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 17



ఈరోజు నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం పద్మశాలి కాలనీ కి చెందిన కొలను గురుమూర్తి నేత అనారోగ్యంతో మృతిచెందగా వారి మృత దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ , ఈ కార్యక్రమంలో వంటపాక సతీష్, రాజశేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూసికి తగ్గిన వరద ప్రవాహం

ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 17



నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం మూసి ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గింది, ప్రస్తుతం ఇన్ఫ్లో 5.64.26 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 4.208, 46 క్యూసెక్కులుగా నమోదు అయ్యింది, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు గాక ప్రస్తుతం 642 45 అడుగుల వద్ద ఉంది, ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థం 4.46 టీఎంసీలు కాగా ప్రస్తుత 3.79 టీఎంసీల నీటి నిల్వ ఉంది, రెండు క్రాస్ట్ గేట్లను రెండు అడుగుల మేరకు ఎత్తి ఉంచినట్లు ప్రాజె

## పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

**నార్కెట్ పల్లి ప్రభాకర్ ఆగస్టు 17** మన ఊరు మనబడి అనే కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులంతా తమ తమ గ్రామాలలో ఉన్న పాఠశాలల అభివృద్ధికి తమ వంతు పూర్తి సహాయ సహకారాల అందించాలని, కోరారు చెరువుగట్టు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షుడు వారాల రమేష్. పాఠశాల ఆవరణంలో ఉన్న తరగతి గదులకు పెయింటింగ్ వేయిస్తానని మాట ఇచ్చి ఆదివారం పాఠశాల గదులకు పెయింటింగ్ వేయించారు. ఇచ్చిన మాట మేరకు తరగతి గదులకు పెయింటింగ్ వేయించి విద్యార్థుల ఆనందానికి కారణమైన రమేష్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎంతగానో అభినందించారు.అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు.

# పింకీ జాగలానికి అంతిమ వీడుకోలు..

### నివాళులు అర్పించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 17:** పింకీ (ట్రాకర్) జాగిలం అందించిన సేవలు మరువలేనివనీ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. ఆదివారం అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందిన పింకీ జాగలానికి అంతిమ వీడుకోలు చెప్పి ఆయన మాట్లాడారు. 2014లో ఐబిటీ మొయినాబాద్ లో 9 నెలల పాటు డాగ్ హ్యాండ్లర్ నాగరాజు తో పాటు శిక్షణ. శిక్షణా కాలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన జాగిలం. నేర పరిశోధనలో సాటి లేని జాగిలం,వాసన పసిగట్టిందంటే వదిలి పెట్టని నైజం. 12 సంవత్సరాలుగా అనేక కీలక కేసులలో నేరస్థులను డిటెక్ట్ చేసి పోలీస్ శాఖకు వెన్ను దన్నుగా నిలిచిన పింకీ. గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక వ్యక్తిని ముక్కలు ముక్కలుగా నరికి పలు చౌరస్తాలలో తల,మండెం భాగాలను వేరు చేసిన కేసులో నిందితులను పట్టుకోవడానికి కీలక పాత్ర పోషించిన పింకీ...నల్లగొండ జిల్లా కేంద్రం లో జూలకంటి ఇంద్ర రెడ్డి ఫంక్షన్ హల్ వద్ద జరిగిన 1కోటి 40 లక్షల రూపాయల చోరీ కేసులో గంటల వ్యవధిలో నిందితుల జాడలను తెలిపింది. గుండాల మండలం లోని వంగాల గ్రామం లో ఒక వ్యక్తిని చంపి బావిలో పడవేసిన వారం రోజుల తరువాత విషయం తెలుసుకున్న తరువాత ఈ డాగ్ తో అన్వేషణ చేస్తే



నిందితుల ఇండ్ల లోకి వెళ్లి పసిగట్టింది. ఇలా పింకీ విధినిర్వహణలో చేసిన సేవలు మరువలేనివి. అనారోగ్యం తో మరణించిన పోలీస్ జాగిలం పింకీ. జాగిలం కు కన్నీటి వీడ్కోలు పలికిన జిల్లా పోలీసులు. జిల్లా ఎస్పీ చంద్ర పవార్ ఆదేశాలతో అడిషనల్ ఎస్పీ రమేష్ పింకీ భౌతికకాయానికి ఘనంగా అధికారక లాంచనాలతో, పింకీ కు శ్రద్ధాంజలి ఘటించి పూలమాలవేసి కన్నీటి పర్వతంతో ఘనంగా జీవితకాల వీడ్కోలు పలికారు.

# సబ్ జూనియర్ జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపిక

### ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు వెల్లడి



**నల్గొండ టౌన్ ఆగస్టు 17, ప్రభాతవార్త:** ఈనెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకుచత్తీస్ గడ్ రాష్ట్రంలో జరుగుతున్న సబ్ జూనియర్ బాలికల జాతీయ స్థాయి ఫుట్బాల్ పోటీలకు నల్గొండ చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్ కు చెందిన మద్ది కీర్తన, కురుమిళ్ళ అరుణ జ్యోతి లు ఎంపికైనారని ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాగిరిబాబు తెలిపారు.మద్ది కీర్తన నల్గొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్నది.కురుమిళ్ళ అరుణ జ్యోతి గుర్రంపోడు మోడల్ హైస్కూల్లో 8తరగతి చదువుతున్నది.ఇద్దరు క్రీడాకారిణులు గత 4 సంవత్సరాలుగా నల్గొండ పట్టణంలోని చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్ కోచ్ మద్ది కర్ణాకర్ శిక్షణలో నిరంతరం క్రమశిక్షణ పట్టుదలతో సాధన చేస్తూ, ఫుట్బాల్ క్రీడలో అంచలంచలుగా ఎదుగుతూ గతంలో పలుసార్లు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీల్లో పాల్గొని ప్రస్తుతం జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైనారని ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఫుట్బాల్ క్రీడా అభివృద్ధికి, ఫుట్బాల్ క్రీడాకారులకు మంచి సహాయ సహకారాలు అందిస్తున్న తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ కె.టి.మహి, అధ్యక్షులు మహ్మద్ రఫత్అలీ, ప్రధాన కార్యదర్శి జి.పి.ఫల్గుణ లకు ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఓయూలో అడ్మిషన్ ఈనెల 30 చివరి గడువు ..

### అడ్మిషన్ ప్రక్రియలో ఉమ్మడి నల్లగొండను ప్రథమ స్థానంలో ఉంటుంచాలి..

### జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి. ధర్మానాయక్

**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 17 :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 202526 విద్యా సంవత్సరానికి డిగ్రీ, పీజీ కోర్సులలో అతి తక్కువ పీజులతో అడ్మిషన్లు పొందెందుకు ఈనెల 30 వ తేదీ చివరి గడువు ఉందని యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి. ధర్మా నాయక్ తెలిపారు. నల్లగొండ లోని యూనివర్సిటీ రీజినల్ సెంటర్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ధర్మానాయక్ మాట్లాడుతూ అతి తక్కువ పీజుతో దేశంలో ఏ యూనివర్సిటీ అందించిన ఉన్నత విద్యను కేవలం బిఆర్ఓయూలో బిఎ, బికాం, బిఎస్ సి, ఎంఎ, ఎంకాం, ఎం ఎస్ సి, డిప్లొమా కోర్సులలో చదువుకునేదుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం కోసం యూనివర్సిటీ వి సి డాక్టర్ గంట చక్రపాణి తీసుకున్న నిర్ణయంతో సమతఖి ఫ్రీషిప్లు నిపుణ ఫెలోషిప్లు ఇవ్వబోతున్నామన్నారు. సమత ఫ్లీషిప్ ఆదివాసీలు, ప్రాచీన గిరిజనులు, ట్రాన్స్ జెండర్ ప్రజలు, శారీరక వికలాంగులు దివ్యాంగులకు ఉచిత విద్యను అందించబోతున్నాంఅని తెలిపారు. ఇప్పటివరకు దేశంలో ఏ విశ్వవిద్యాలయం కూడా ఈ ప్రయత్నం చేయలేదు. దీనివల్ల తెలంగాణలో ట్రాన్స్ జెండర్ తోపాటు దివ్యాంగులు, గోండు కోయ, చెంచు ఆదివాసులు ఎలాంటి ఫీజు లేకుండా ఉన్నత చదువులు చదువుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అదేవిదంగా వివిధ కారణాల చేత తమ విద్యను మధ్యలో వదిలేసిన వారు, ముఖ్యంగా గృహిణిలు, ఉద్యోగస్తులు అదేవిదంగా ఉన్నత విద్యను అభ్యసించలనే ఆసక్తి ఉన్నవారు ఎవరైనా యూనివర్సిటీ అందిస్తున్నటువంటి చక్కటి అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు.ఇంటెర్మీడియేట్ లేదా రెండు సంవత్సరాలు ఐటిఐ, ఓపెన్ ఇంటర్, 10+2 కోర్సు చదివిన వాళ్ళు పాలిటెక్నిక్ కోర్సు ఉత్తీర్ణులైన విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవచ్చున్నారు. వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకొని మీరు ఎంచుకున్న స్టడీ సెంటర్లో సంప్రదించాలన్నారు. సర్టిఫికెట్స్ వెరిఫై చేయించుకున్న తరువాత ట్యుషన్ ఫీజు చెల్లించ వచ్చున్నారు. బిఎ. బికాం. బిఎస్ సి ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజు చెల్లించాలన్నారు. డిగ్రీ, పీజీ రెండవ, మూడోవ సంవత్సర విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజు చెల్లించాలన్నారు. అడ్మిషన్ ప్రక్రియలో ప్రతి సంవత్సరం ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో ఉంటుందని అదే స్ఫూర్తిని అందరు కొనసాగించి అత్యధిక మంది అరులైన అడ్మిషన్ చేసుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్, ఎన్ జి కాలేజీ అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ పరంగి రవి, మహిళా డిగ్రీ కళాశాల గ్రంథ పాలకులు రాజారామ్, పున్న అంజయ్య, తదితరులు ఉన్నారు.

# నల్గొండ ఫోటో జర్నలిస్టులకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డులు

*నల్గొండ టౌన్ ఆగస్టు 17, ప్రభాతవార్త:*

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ వారు నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన పోటీలో నల్గొండ జిల్లాకు చెందిన నలుగురు ఫోటో జర్నలిస్టులు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డులకు ఎంపికయ్యారు. రైతు భరోసా, రైతులకు బోనస్ ధర, ఇందిరమ్మ ఇండ్లు చేయూత, రాజీవ్ యువ వికాసం తెలంగాణలో ఉత్తమ వార్త చిత్రాలు ఫోటోగ్రఫీ పోటీలలో ముచ్చర్ల విజయ్ కుమార్ ముచ్చర్ల శ్రీనివాస్ కారింగు శ్రీనివాస్ కారింగు వెంకన్న లు అవార్డులు గెలుపు పొందారు. రాష్ట సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు శ్రీమతి సిహెచ్ ప్రియాంక ఐఏఎస్ స్పెషల్ కమిషనర్ చేతులమీదుగా ఈనెల 19 తారీఖున మంగళవారం నాడు హైదరాబాద్ గ్రీన్ పార్క్ హోటల్ లో అవార్డుతో పాటు నగదు పురస్కారాన్ని అందుకోనున్నారు.



## నల్లగొండ వార్త

# జగజ్జనని ఆశీస్సులుతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి ఆగస్టు 17ప్రభాతవార్త :** జగజ్జనని కాళికా మహాదేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ ప్రాంత ప్రజలపై ఉండి, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆకాంక్షించారు.ఆదివారం మండల పరిధిలోని అంగడి కుర్మపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ జగజ్జనని కాళికా మహాదేవి ముఖద్వారము శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అధితిగా హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగజ్జనని కాళికా మహాదేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజకవర్గ ప్రాంత ప్రజలపై ఉండి, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు సంజీవ రెడ్డి, మాజీ జడ్పిటిసి హరి నాయక్, కుర్మేడు మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ ముంజంపల్లి విద్యాదర్, అంగిరేకుల గోవర్ధన్,తమ్మిడి రవి శంకర్ రెడ్డి, ఈరటి మల్లేష్ యాదవ్, కట్ట మహేష్, కట్ట శ్రీకాంత్, చెవిటి సైదులు, మహేష్, ఆంజనేయులు,అందోజు సత్యం, దార్ల జంగయ్య,ఆదిమూలం మహేష్,మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ,యూత్ కాంగ్రెస్ నాయకులు , ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య గర్జన ఆత్మీయ సమ్మేళనం

*చింతపల్లి ఆగస్టు 17ప్రభాత వార్త :*



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉస్మానియా మెడికల్ కాలేజ్ 2005 బ్యాచ్ కి చెందిన వైద్య విద్యార్థులు 2010 లో వైద్య గర్జన ద్వారా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. మరల ఆ జ్ఞాపకాలని గుర్తు చేస్తూ శనివారం 2005 బ్యాచ్ రీ యూనియన్ సందర్భంగా డాక్టర్ దుర్గా కిరణ్ ఆధ్వర్యం లో ఉస్మానియా వైద్య కళాశాల లో వైద్య గర్జన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బొంగు రమేష్ 2005 బ్యాచ్ వైద్య గర్జన ఉద్యమ నాయకులైన డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ వంశీకృష్ణ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఉద్యమ స్మృతులను గుర్తు చేసుకుని నాయకులు భావోద్వేగానికి లోనయ్యారు..రాష్ట్ర పునర్నిర్మాణం లో కూడా ఉద్యమ స్ఫూర్తి తో పనిచేస్తామని ప్రతిన బూనారు .ఈ కార్యక్రమంలో 2005 బ్యాచ్ వైద్య విద్యార్థులు డాక్టర్ మంచాల సందీప్ కుమార్, డాక్టర్ సుధీర్, డాక్టర్ నక్క శ్రీకాంత్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ,డాక్టర్ పవన్ ,తదితరులు పాల్గొన్నారు

# అక్తర్ పాషా మరణం సీపీఐ తీరని లోటు

### సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

*గుండాల, ఆగస్టు 17 (ప్రభాతవార్త)*

:యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగ గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు అక్తర్ పాషా అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతితో సీపీఐ పార్టీ కే కాదు, బడుగు బలహీన వర్గాల ఉద్యమాలు కూడా ఒక బలమైన స్ఫూర్తిదాయక నాయకుడిని కోల్పోయాయని పార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.మరిపడిగ గ్రామంలో పాషా పార్థివ దేహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి వై. దామోదర్ రెడ్డి పూలమాల వేసి, ఎర్రగుడ్డ కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మూడు దశాబ్దాలుగా సీపీఐ జెండా కింద బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం పాషా పోరాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని తెలిపారు.ఈ



కార్యక్రమంలో సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి చేడ చంద్రన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆది సాయన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు కే. హరిచంద్ర, మాజీ సర్పంచ్ దుంపల శ్రీనివాస్ , మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పాల్వాయి దయాకర్ రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, మండల కార్యవర్గ సభ్యులు బక్కయ్య, జి. వెంకన్న, స్వామి, చంద్రయ్య, జి. రామచంద్రు, శాఖ కార్యదర్శి యాదయ్య, బిక్షం తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# యాదగిరిగుట్ట దేవస్థానం సూపరింటెండెంట్ రాజన్ బాబు బదిలీ

*భువనగిరి ఆగస్టు 17 ప్రభాతవార్త:*

తెలంగాణ ఎండోమెంట్స్ శాఖ మరోసారి కీలక మార్పులు చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి దేవస్థానంలో సూపరింటెండెంట్‌గా డిప్యూటేషన్‌లో పని చేస్తున్న ఎం. రాజన్ బాబును విధుల నుండి తప్పించి, ఆయనను రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంలో తిరిగి హాజరు కావాలని ఉత్తర్వులు జారీ చేసింది.రాజన్ బాబును గతంలో సాధారణ బదిలీల్లో వేములవాడ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానానికి పంపించారు.అయితే ఆ తర్వాత ఆయనను డిప్యూటేషన్‌పై యాదగిరిగుట్ట లక్ష్మీ ్మ నరసింహ స్వామి దేవస్థానానికి తీసుకొచ్చారు.తాజాగా ఆయనపై వచ్చిన పలు ఆరోపణలు, పరిపాలనలో తలెత్తిన సమస్యలు కారణంగా ఈ డిప్యూటేషన్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.రాజన్ బాబు వెంటనే వేములవాడ దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వద్ద రిపోర్ట్ చేయాలంటూ గత నెల 26న రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసిన నేటికీ యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి పుణ్యక్షేత్రంలోనే విధులు నిర్వహిస్తున్న తీరు పట్ల సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.యాదగిరిగుట్ట, వేములవాడ దేవస్థానాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు ఈ ఉత్తర్వులను అమలు చేసి, శాఖకు తక్షణమే నివేదిక సమర్పించాలని ఎండోమెంట్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులు స్పష్టంగా పేర్కొన్నారు.ఈ నిర్ణయం యాదగిరిగుట్ట దేవస్థానం సిబ్బంది వర్గాల్లో చర్చనీయాంశమైంది. రాజన్ బాబు పదవీకాలంలో దేవస్థానం పరిపాలనలో కొన్ని వివాదాస్పద అంశాలు, ఆరోపణలు తలెత్తాయని, వాటినే దృష్టిలో ఉంచుకొని ఎండోమెంట్స్ శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం కొనసాగుతుంది.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

*: ఆత్మకూరు(ఎం), ఆగస్టు 17 ప్రభాతవార్త*

: మండలంలోని కూరెళ్ళ గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఆదివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బూటకపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు చెప్పిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీలను క్రమబద్ధంగా అమలు చేస్తూ వస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతకు ముందు బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన ఉప సర్పంచ్ కొమ్ము నరేష్, బీఆర్ఎస్ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి గడ్డం



సురేష్, బీఆర్ఎస్ పార్టీ మండలి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కూరెళ్ళ మత్స్యగిరి, బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మలగూడెం సాయికిరణ్, గుండ రాజు, భాషబోయిన మల్లేష్, ఎల్లంకి కుమార్, దడు వెంకటేష్, దడు సతీష్, కూరెళ్ళ యాదగిరి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య, కూరెళ్ళ గ్రామ శాఖ అధ్యక్షులు భాషబోయిన సత్యనారాయణ, కూరెళ్ళ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కూరెళ్ల రమేష్, ఉప్పల నరసింహ, గడ్డం నరేష్, కూరెళ్ళ రవి, మారుపాక ఐలయ్య, నిమ్మల నరసింహ, సోమనబోయిన సత్తయ్య, బెజ్జంకి భిక్షం, నార్కట్టపల్లి సహదేవులు, డాక్టర్ సుధగాని లక్ష ్మయ్య, భాషబోయిన వెంకటయ్య, తుమ్మలగూడెం రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం

*భువనగిరి రూరల్ ఆగస్టు 17 ప్రభాతవార్త*

: శ్రీ విశ్వావసు నామ సంవత్సరం దక్షి ణాయణం శ్రావణము కృష్ణ పక్షము వర్ష ఋతువు నవమి సందర్భంగా ఆదివారంఅఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సుప్రభాత సేవతో ప్రారంభమై నిత్యారాధన నిమిత్తం వేదమంత్రోచ్ఛారణలతో బంగారు బావి నుండి సువర్ణ బిందెతో తీర్థమును తీసుకువచ్చి అలంకార ప్రియుడైన స్వామివారికి మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. దేవాలయంలోని వేణుగోపాల స్వామి, పద్మావతి అమ్మవారికి నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి గోవింద నామస్మరణలతో ఆనంద పరవశులైనారు. ఆదివారం ఐదువేల మంది భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం ఆలయంలోని శ్రీకృష్ణుల వారిని ప్రత్యేకంగా అలంకరించి శేష వాహనంపై తిరువీధి ఉత్సవం నిర్వహించారు. కార్యసిద్ధి హనుమంతుల వారి సన్నిధి వద్ద ఉట్ల పండగ కోలాహలం భక్తుల సమక్షంలో నిర్వహించారు. స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు సమాచారం.

# ట్రాక్టర్ ఫల్టీ వ్యక్తి మృతి

*గుండాల, ఆగస్టు 17 ప్రభాతవార్త*

: అజాగ్రత్తగా అతివేగంతో ట్రాక్టర్ నడిపి ఒక వ్యక్తి మృతికి, ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడటానికి ట్రాక్టర్ డ్రైవర్ కారణమైన సంఘటన ఆదివారం రాత్రి గుండాల మండలం బండ కొత్తపెల్లి గ్రామంలో చోటు చేసుకుంది . గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలో బోనాల సందర్భంగా ముత్యాలమ్మ తల్లికి భక్తులు బండ్లు తిప్పుతూ ఉత్సాహంగా పాల్గొంటున్న వేళ దుర్ఘటనచోటుచేసుకుంది.గ్రామానికి చెందిన చీకటి కుమారస్వామి మద్యం మత్తులో ట్రాక్టర్ నడపడం వల్ల అది అదుపు తప్పి జనసందోహంలోకిదూసుకుపోయింది. దీంతో అక్కడికి బోనాలు చూడడానికి చేరుకున్న ప్రజలు తీవ్రంగా భయాందోళనకు గురయ్యారు.ఈ ప్రమాదంలో గ్రామస్థుడు రామగిరి శ్రీరాములు (50) గాయాలు తీవ్రతరం కావడంతో అక్కడికక్కడే మరణించగా, మరో వ్యక్తి పోతుగంటి లింగన్న (40) అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. వెంటనే పోలీసులు స్పందించి లింగన్నను తమ వాహనంలో సమీప ఆసుపత్రికి తరలించారు. అలాగే బుర్ర శేఖర్ అనే వ్యక్తి కి



తీవ్ర గాయాలయ్యాయి.గ్రామంలో బోనాల ఆనందం ఒక్కసారిగా విషాదంగా మారింది. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ట్రాక్టర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పండుగ వేళ అపశృతి చోటుచేసుకుని ఒక వ్యక్తి నిండు ప్రాణాలు కోల్పోయిన సంఘటన బండ కొత్తపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.




# అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేద్దాం

*బీబీనగర్, ఆగస్టు 17 ప్రభాతవార్త*



:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరం పని చేద్దామని మాజీ ఎంపీటీసీ దేశం ముత్యాలు గౌడ్ అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగళ్ల బాబురావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ తన జ్ఞానంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివగళ్ల ఇస్తారి, దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ బుషపాక మల్లేష్ నాయకులు ములగరం బాల నరసింహ్మ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు చిన్నగల్ల లింగస్వామి, నాయకులు మంద ఉప్పలయ్య, మంద శ్రీశైలం, మంద భాస్కర్, బండారి యాదగిరి మొలగరం భరత్, శివగల్ల గౌతమ్, ములగరం లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాట్యమండలి మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 17 ప్రభాతవార్త:*



రామన్నపేటలో ఈ నెల 20, 21న ప్రజాకవి సుద్దాల హనుమంతుకళా ప్రాంగణంలో నిర్వహించే ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు కోరారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి మండల అధ్యక్షుడు సంఘపాక స్వామి, కార్యదర్శి ఎల్లంకి స్వామి, డివిజన్ కార్యదర్శి ఎలిమినేటి నగేష్, సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్, నాయకులు నోముల స్వామి, కందడి అనంత రెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి, కారుపాటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని శవం లభ్యం

*బీబీనగర్, ఆగస్టు 17 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని రైల్వే పట్టాలపై గుర్తు తెలియని కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారని రైల్వే హెడ్ కానిస్టేబుల్ జె. కృష్ణారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 25 సంవత్సరాల వ్యక్తి ఎరుపు ఛాయా రంగు కలిగి ఉన్న వ్యక్తి



గుర్తు తెలియని రైలు నుండి ప్రమాదవశాత్తు పడి మృతి చెంది ఉంటాడని తెలిపారు. బ్లాక్ అండ్ వైట్ కలర్ ఫుల్ టీ షర్ట్ నీలం కలర్ జీన్స్ ప్యాంటు కలిగి ఉన్నాడని తెలిపారు. మృతదేహం భువనగిరి ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీ గదిలో భద్రపరచినట్టు తెలిపారు ఆచూకీ తెలిసినవారు వెంటనే సమాచారాన్ని అందించాలని కోరారు.

# సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ ఆగష్టు 17 ప్రభాతవార్త*

బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే కార్యక్రమంలో భాగంగా ఈనెల 25న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఇంద్ర పార్క్ లో సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా బీసీలు హైదరాబాద్ కి తరలిరావాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో బీసీ యువజన సంఘం నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లపై అన్ని రాజకీయ పార్టీలు నిత్యం బీసీ జపం చేస్తూ బీసీలపై కపట ప్రేమ చూపుతూ



రాజకీయ పార్టీలు పబ్బం గడుపుతున్నారన్నారు. బీసీలను ఓటు బ్యాంకు గానే చూస్తున్న రాజకీయ పార్టీలకు బీసీలే ఒక రాజకీయ శక్తిగా ఎదిగే సమయం ఆసన్నమైందన్నారు. దీక్షకు బీసీలంతా మద్దతుగా 25న ఊరుకో బండితో హైదరాబాద్ ఇంద్ర పార్క్ లో జరిగే సత్యాగ్రహ దీక్షకు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలకల మురళి యాదవ్, గంగాధర్. నరసింహ, నరేష్, సతీష్ ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19న తక్షణప్రవేశాలకై కౌన్సిలింగ్

*త్రిపురారం. ప్రభాతవార్త:*

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలల్లో 2025 2026 విద్యా సంవత్సరానికి గాని 5 నుండి 9వ తరగతి వరకు ఖాళీ సీట్ల భర్తీకి తక్షణ ప్రవేశాల కొరకు ఈనెల 19న కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు నల్లగొండ రీజియన్ ప్రాంతీయ సమన్వయ అధికారి ఇ. బలరాం తెలిపారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ గిరిజన గురుకుల బాలుర పాఠశాలల్లో బాలురకు ఆయా తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కొరకు మిర్యాలగూడ మండలం అవంతిపురంలోగల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాల హాఫ్ ఎ క్సలెన్స్ ( బాలుర)లో ఈనెల 19న త క్షణ ప్రవేశం పొందకోరే విద్యార్థులు ఉదయం 9 గంటల నుండి సంబంధిత ధృవీకరణ పత్రములతో హాజరు కావాలన్నారు.

# సహకారం అందింది సమస్య తీరింది



*మిర్యాలగూడ. ఆగష్టు 17 ప్రభాతవార్త:*

30 కుటుంబాలు నివాసం ఉంటున్న బీసీ కాలనీకి గత రెండేళ్లుగా ఎలాంటి దారి సౌకర్యం లేకపోవడంతో నడకే శరణ్యమై పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారానికి మాజీ ప్రజా ప్రతినిధులు నడుం బిగించారు. వివరాల్లోకెళ్తే మిర్యాలగూడ మండలంలోని ఉమ్మడి దొండవారి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ కాలనీకి గతంలో దారి ఉన్నప్పటికీ స్థానిక రాజకీయ కక్షల కారణంగా రాకపోకలు నిలిచిపోవడంతో సాగర్ ఎడమకాలువ పైనే వాహనాలు పొలాల మధ్య నుండి విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు, మహిళలు నడవ వలసిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై పలుమార్లు జిల్లా అధికారులకు విన్నవించడంతోపాటు, రాష్ట్ర హైకోర్టు నుండి ఆదేశాలు వచ్చినప్పటికీ రాకపోకలను పునరుద్ధరించలేకపోయారు. రహదారి ప్రారంభోత్సవం సందర్భంగా వారిని గ్రామస్తులు పూల జల్లు కురిపించి స్వాగతం పలికి దారి ఏర్పాటుకు సహకరించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన ఊరి రుణం తీర్చుకునేందుకు రాజకీయాలతో, పదవులతో సంబంధం లేకుండా రాజకీయాలకతీతంగా తమ వంతు సహకారం అందిస్తామన్నారు. గ్రామాభివృద్ధిలో రాజకీయాలను పక్కనపెట్టి గ్రామాల సమగ్ర అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఈశ్వర్, మాజీ సర్పంచులు ఎలకాని సుజాత రమణ, బిక్షం గౌడ్, గంగాధర్, దొండ నాగయ్య, పాశం రవీందర్ రెడ్డి, గార్లపాటి సుధాకర్ రెడ్డి,సాగర్ రెడ్డి, కృష్ణయ్య, శీను, వెంకన్న తదితరులున్నారు.

# పోలీస్ స్టేషన్ ఎదుట మృతుని బంధువుల ఆందోళన

*మిర్యాలగూడ. ఆగష్టు 17 ప్రభాతవార్త*

హత్యకు గురైన మృతుని కుటుంబ సభ్యులు నిందితులను కఠినంగా శిక్షి ంచాలని మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు ఆదివారం ఆందోళన చేపట్టారు. పట్టణంలోని ఆరో వార్డు ఇందిరమ్మ కాలనీ కి చెందిన శ్రీనివాస ఈశ్వర్ (18) గత రాత్రి హత్యకు గురి కాగా హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని మృతుని బంధువులు మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని కోదాడ మిర్యాలగూడ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. దీంతో పోలీస్ స్టేషన్ సమీపంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. హత్య చేసిన నిందితులను చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# ప్రణయ సౌరభము చారిత్రక వైభవం గ్రంథ ఆవిష్కరణ

*మిర్యాలగూడ. ఆగష్టు 17 ప్రభాతవార్త*



పుస్తక పఠనం మేధాశక్తిని పెంపొందించడమే కాకుండా చారిత్రక సాంస్కృతిక విషయాలను తెలియజేస్తాయని, పుస్తకాలు చదవడం ద్వారా పలు విషయాలను తెలుసుకొని జీవితానికి ఒక దశాదిశను రూపొందించుకోవచ్చని విశ్రాంత ఐఏఎస్ అధికారి ముక్తేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో తడక మళ్ల రామచందర్ రావు అధ్యక్షతన పుస్తక ఆవిష్కరణ సభ నిర్వహించారు. గ్రంథ రచయిత ముడుంబై పురుషోత్తమాచార్యులు మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో పుస్తకము, ఒక గ్రంథము రాయడం అనేది సామాన్య విషయం కాదని పుస్తకాల పట్ల ఎంతో నిబద్ధత రాయాలని కోరిక బలంగా ఉంటే తప్ప అందరికీ సాధ్యం కాదన్నారు. నేటి యువతలో ప్రతి విషయానికి సోషల్ మీడియా గూగుల్ పై ఆధారపడుతున్నారని. రానురాను సమాజంలో పుస్తక పఠన తగ్గిపోతుందని, ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేసి పుస్తకాలను అందించి విద్యార్థులకు గత వైభవాన్ని తెలపాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ నాటక సమాజాల అధ్యక్షులు తడకమళ్ల రామచంద్రరావు మాట్లాడుతూ నాటక రంగం అంతరించిపోతున్న నేటి కాలంలో చెత్తనాచార్యులు ప్రణయ సౌరభం చారిత్రక వైభవం రచించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ విశ్లేషకులు సంఘనభట్ల నరసయ్య, రంగస్థలం సీనియర్ నటులు సోమ అంజిరెడ్డి, గంజి సత్యనారాయణ, సూలూరి శివ సుబ్రహ్మణ్యం, కాటేపల్లి లక్షీ ్మనరసింహమూర్తి, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్షులు రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి, సంస్థ కోశాధికారి లక్షీ ్మనారాయణ శర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పయ్యావుల శ్రీనివాస్ రావ్, దేవాలయ చైర్మన్ సూదిని వెంకటరెడ్డి. కళాకారులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ కార్మికుల సమస్యలపై పోరాడుదాం

*మిర్యాలగూడ. ఆగష్టు 17 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలు కండక్టర్, డ్రైవర్లుగా పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఐక్యంగా పోరాడుదామని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ అసోసియేషన్ రీజియన్ కార్యనిర్వాహ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి వెంకటరత్నం, కడియం రమేష్ లు అన్నారు. ఆదివారం స్థానిక ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం భవనంలో డిపో సంఘం అధ్యక్షులు దైద బాల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలు కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యల్లో ప్రధానంగా ఈ పీకే పేరిట కండక్టర్లను, కేఎంపిఎల్, డ్యామేజీల పేరిట అక్రమ కోతలతో డ్రైవర్లపై వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. పండుగలు, ప్రత్యేకమైన రద్దీ సందర్భంలో షెడ్యూల్ డ్యూటీలను స్పెషల్ డ్యూటీలుగా మార్చి అదనపు కిలోమీటర్లతో పారితోషికం ఇవ్వకపోవడం, వారానికి మూడు స్పెషల్ ఆఫర్ చేస్తున్న వారిని, ఆ డ్యూటీలు చేయనీయకుండా వారితోనే డబల్ డ్యూటీలు చేయిస్తూ, డబల్ డ్యూటీలు చేసిన వారికి ఇచ్చిన సి ఎఫ్ లను రద్దు చేసి డ్యూటీ లను బుక్ చేయడం తదితర పలు సమస్యలపై చర్చించి సమస్యలు పరిష్కారం కొరకు డిపో మేనేజర్ కి వినతిపత్రం అందజేయాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి డి భాగ్యరాజు, సహాయ కార్యదర్శి ఆర్జె మెర్సీ, కె.పి సింగ్, ఎం హోతి రామ్






# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

*. మిర్యాలగూడ ఆగష్టు 17 ప్రభాతవార్త*



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కాంగ్రెస్ నాయకులు బంటు రమేష్ ముదిరాజ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీలలో విజేత జట్టు సభ్యులకు కప్, వ్యక్తిగత బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలతో స్నేహభావంపెంపొందించవచ్చన్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ రాథోడ్, కోళ్ల రవి, బంటు సతీష్, నాగరాజు, కోళ్ల శేఖర్, బంటు శివ, గిరి ప్రసాద్, నవీన్ కుమార్, కోళ్ల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ దేవాలయంలో మహిళలు ప్రత్యేక పూజలు

*మిర్యాలగూడ ఆగష్టు 17 ప్రభాతవార్త*



భక్తుల అఖండ విశ్వాసాల మధ్య ఘనంగా శ్రావణమాసం ఆఖరి బోనాలు ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోశ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం లో మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. పట్టణంలోని ఖమ్మం రోడ్డు లో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో తెల్లవారుజాము నుండి మహిళలు పెద్ద సంఖ్యలో శ్రావణ మాసం ఆఖరి బోనాలను సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్ మాట్లాడుతూ ఈ మహోత్సవానికి తమ వంతు సహకారం అందించి దాతృత్వం వైపు మళ్లిన దాతలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి గుడి నిర్మాణానికి సుమారు 30 లక్షలు అవసరం ఉందని మిగిలిన పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాల్సిందిగా కోరారు. ఆయన వెంట ఆలయ కమిటీ సభ్యులు బంటు సైదులు, మెరుగు రోశయ్య,బంటు శ్రీనివాస్ ,లింగంపల్లి శ్రీనివాసు, కోల శ్రీనివాసు, నక్క శేఖర్, అవతారం మురళి, కోల రాంబాబు, కొంక వెంకన్న, బంటు రమేష్, కోల రామస్వామి, అవతారపు ఈదయ, దుండిగాల విజయ, ఆధారప పద్మ, కొంక శ్రీనివాసు కోల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

*మిర్యాలగూడ. ఆగష్టు 17 ప్రభాతవార్త*

మీ సేవా నిర్వాహకులు ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని టీజీఎంఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ రాజా అన్నారు. ఆదివారం నల్గొండలో జరిగిన తెలంగాణ మీసేవ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశంలో రాజా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికవగా రాష్ట్ర అధ్యక్షుడు బైరా శంకర్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ జిల్లాలో ఆధార్, మీసేవ కేంద్రాల నిర్వహకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉంటూ మీ సేవలో అభివృద్ధికి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మోహిత్, బాలరాజు ముఖేష్, వినోద్ జిల్లా అధ్యక్షుడు క్రాంతి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు రహీం, మీడియా కోఆర్డినేటర్ రమేష్, హోమ్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, అంజి, తిరుపతయ్య పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ పరిధిలో వ్యవసాయ కళాశాల నిర్మాణం

### .. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 17 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గానికి మంజూరైన వ్యవసాయ కళాశాల నిర్మాణానికి హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని మగ్దూంనగర్ సమీపంలో ఉన్న ప్ర భుత్వ భూములు, పాలకీడు మండలం గుండ్లపాడ్ సమీప ప్రభుత్వభూములు అనుకూలంగా ఉన్నాయని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన పాలకీడు మండలం గుండ్లపాడ్ పరిధిలో ప్రభుత్వ భూమిని పరిశీలించి అనంతరం హుజూర్ నగర్ పట్టణ పరిధిలోని మఠంపల్లి రోడ్డులో ఉన్న మగ్దూంనగర్ గ్రామ సమీపంలో గంగమ్మ గుడి వద్ద ఉన్న ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వైస్



ఛాన్సలర్ జానయ్య, డీన్ ఝాన్సీరాణిలతో కలిసి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల నిర్మాణానికి పాలకీడు ప్రభుత్వ భూములు అనుకూలంగా ఉన్నా హుజూర్‌న గర్ పట్టణ పరిధిలో మగ్దూంనగర్ గ్రామ సమీపంలో భూములు మఠంపల్లి ప్రధాన రహదారికి సమీపంలో సర్వే,నెం.1041లో ఉన్న ప్రభుత్వ భూము లు వ్యవసాయ కళాశాల నిర్మాణానికి ఎంతో అనువుగా ఉన్నాయని, ఈ వ్యవసాయ కళాశాలకు అవసరమైన వ్యవసాయక్షేత్రాలు నిర్వహించడానికి సాగర్ ఎడమ కాలువ నీరు సైతం సమీపంలో ముక్త్యాల కాలువ ఉండటంవల్ల ఈ ప్రాంతం వ్యవసాయ కళాశాల నిర్మాణానికి అనువైనదిగా అగ్రికల్చర్ యూని వర్సిటి అధికారులు తెలుపుతున్నారని అన్నారు. త్వరలో వ్యవసాయ కళాశాల నిర్మాణంకు సంబంధించి ఎక్కడ అనేది అధికారిక ప్రకటన విడుదల చేస్తా మని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో వేణుగోపాల్‌రెడ్డి, లింగయ్య, జిల్లా ఎస్‌పి కె.నర్సింహ, జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి, ఆర్డీవో శ్రీని వాసులు, తహసిల్దార్లు నాగార్జున్‌రెడ్డి, కమలాకర్, ఏవో కళ్యాణ చక్రవర్తి, కాంగ్రెస్ నాయకులు తన్నీరు మల్లికార్జున్‌రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, జక్కుల మల్లయ్య, అజీజ్‌పాషా, అమర్‌నాథ్ రెడ్డి, గెల్లి రవి, కోతి సంపత్‌రెడ్డి, శివరాంయాదవ్, గంగసాని ఎల్లారెడ్డి, అట్లూరి హరిబాబు, తేజావత్ సైదులునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ తల్లి జాతర

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 17 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో ఊరచెరువులో ఉన్న పెద్ద ముత్యాలమ్మ తల్లి జాతర అదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే భారీగా భక్తులు మేళతాళాలు, డప్పు చప్పుళ్లు, నృత్యాలతో సందడి చేస్తూ ఊరేగింపుగా తరలి వచ్చి గ్రామదేవత అయిన పోచమ్మ తల్లి ముత్యాలమ్మను దర్శించు కొని బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలో ప్రతి ఇంటిలో ఈ పండుగ సందర్భంగా ఆడపడుచులు ప్రత్యేకంగా తయారు చేసిన బోనా లతో తరలివచ్చి దేవాలయం చుట్టూ ప్రదక్షణలు చేసి తమను చల్లంగా చూడాలని అమ్మవారికి పూజలు చేశారు. రైతులు ఎడ్ల





బండ్లు, ట్రాక్టర్లపై ప్రత్యేకం గా రూపొందించిన రంగు రంగు కాగితాలు, చీరెలతో, వేపమండలతో ప్రభలను చక్కగా అలంకరించి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పూజలు నిర్వ హించి పాడి పంట చల్లగా చూసి తమ కుటుంబాలను కాపాడాలని ప్రత్యేకంగా అమ్మవారిని కోరుకున్నారు. ఆలయ కమిటి, మున్సిపాల్టీ



అధికారులు, పో లీస్ సిబ్బంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో జాతర ప్రశాంతంగా జరిగింది. ముఖ్యంగా పోలీస్ సిబ్బంది ట్రాఫి క్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని జాతర పూర్తి చేశారు.

# వైభవంగా రాధాకృష్ణుల ఊరేగింపు ఉత్సవం

*మేళ్లచెరువు ఆగష్ట్ 17 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో ఆదివారం శ్రీకృష్ణామి కార్యక్రమాల్లో భాగంగా గ్రామపుర వీధుల్లో శ్రీరాధాకృష్ణుల, శ్రీలక్ష్మి వెంకటేశ్వరుల ఊరేగింపు ఉత్సవం, రథోత్సవం మేళతాళములతో, భజన కోలాటములతో అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేతకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ మాసోత్సవాల కార్యక్రమాలలో భాగంగా పాలాభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, దైవనామ స్మ రణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో పండ్ల రసా లతో అభిషేకములు, చిన్ని కృష్ణుడి వేషధారణలో బాలురు, గోపికల వేషధారణలో బాలికలు, రాజభోగ హారతి, ఊంజల సేవతోపాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లా న్ చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి



వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ య ా జి వె ం క ట నా రా య ం ణ , వా వు దే వ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రపంచ సిట్టింగ్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌కు నరేష్ యాదవ్ ఎంపిక

*_మేళ్లచెరువు ఆగష్ట్ 17 ప్రభాతవార్త*

మండలంలోని కందిబండ గ్రామానికి చెందిన వాగుల నరేష్ యాదవ్ అక్టోబర్ 8 నుంచి 18వ తేది వరకు జరిగే ప్రపంచ సిట్టింగ్ వాలీబాల్ ఛాంపియన్ షిప్‌కు భారతదేశం తరపున ఎంపికయ్యారు. గతంలో జరిగిన నేషనల్



ఛాంపియన్ షిప్ ప్రతిభ ఆధారంగా 2014లో చైనాలో జరిగిన పీరా బ్యాచ్ వాల్ బాల్ పోటీల్లో ఎ ా ల ొ ్గ ని భారతదేశంకు నరేష్ యాదవ్ రెండవస్థానం నిలబెట్టారు. వీటి అర్హతల ఆధారంగా ప్రపంచ ఛాంపియన్‌కు ఎంపిక అయిన సంద ర్భంగా గ్రామ కార్యదర్శి షేక్ రషీద్‌తోపాటు పలువురు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేసి నరేష్ యాదవ్‌ను అభినందించారు.

## తెలంగాణ ప్రో కబడ్డీ జట్టుకు ఎంపికైన అనిల్ యాదవ్

*నేరేడుచర్లఆగస్టు17 ప్రభాత వార్త*

కబడ్డీ క్రీడపైన ఇష్టం తో చిన్నతనం నుంచి కష్టపడి అతను అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. తల్లిదండ్రులు, గ్రామస్థులు, స్నేహితుల ప్రోత్సాహంతో కష్టపడి ఆడి నేడు తెలంగాణ ప్రో కబడ్డీ జట్టులోకి అనిల్ ఎంపికైనాడు. కల్లూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సంకబుడ్డి గోపి, పద్మ దంపతలకు జన్మించిన సంకబుడ్డి అనిల్కు చిన్న తనం నుంచి చదువుతో పాటు కబడ్డీపైన ఉన్న మక్కువను గమనించి తల్లిదండ్రులు అతనినీ ప్రోత్సహించారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు కల్లూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు పెంచికల్ దిన్న జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో, ఇంటర్, డిగ్రీ మిర్యాలగూడలో విద్యనభ్యసిం చాడు. అనిల్ యాదవ్ చిన్న చిన్న టోర్నమెంట్లు ఆడుతూ ఎక్కడికిపోయిన తన జట్టును గెలిపించుకుంటూ వస్తున్నాడు. ఆ సమయంలో తన ప్రతిభను గుర్తించి తెలంగాణ బోర్డ్ తనను తెలంగాణ స్టేట్ తరపున ఆడిపించారు.

## హుజూర్ నగర్ వార్త

### ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి



*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 17 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రామదేవత ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో హుజూర్‌నగర్ ప్రజలందరికీ మంచి జరగాలని మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఊరచెరువులో ఉన్న పెద్ద ముత్యాలమ్మ తల్లి జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు పాడి పంటలతోపాటు సుఖ శాంతులు కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు. అమ్మలను గన్న అమ్మ ముత్యాలమ్మ తల్లి ప్రతి ఒక్కరిపై తన కరుణా కటాక్షాలను ప్రసాదించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు ఆయనను పూలమాల, శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండా హరీష్‌గౌడ్, సోమగాని ప్రదీప్‌గౌడ్, పశ్య వెంకటరెడ్డి, పొనుగుపాటి అశోక్, రాంశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ నాయకుల ప్రత్యేక పూజలు....**

పట్టణంలోని ముత్యాలమ్మ జాతరలో సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకటరెడ్డి, ఉజ్జిని యాదగిరిరావులు ఆదివారం పాల్గొ ని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలో జరిగే ఈ ముత్యాలమ్మ తల్లి జాతర అన్ని వర్గాల ప్రజలు పాల్గొని నిర్వహించడం ఎంతో సంతోషక రమైన విషయమని ఇది సామాజిక, సాంస్కృతిక, ప్రాంతీయఐకమత్యాన్ని తెలియజేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు గన్నా చంద్రశేఖర్, కౌన్సిల్ సభ్యుడు ఎల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరి, ఎల్లావుల రమేష్‌లు పాల్గొన్నారు.

### అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లో అడ్మిషన్లకు ఆగష్ట్ 28 వరకు అవకాశం

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 17 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలో ఫణిగిరి గట్టు రామస్వామి దేవాలయంవద్ద ఉన్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏటిసిలో వివిధ కోర్సుల అడ్మిషన్లకు ఈనెల28 వరకు గడువుతేది పెంచినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. హుజూర్‌నగర్ పట్టణంలోఉన్న ఈ అడ్వా న్స్ టెక్నాలజీ సెంటర్‌లో నూతన పారిశ్రామిక 4.0 కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉపాది అవకాశాలు పొందేలా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 28 వరకు 2025..27 విద్యా సంవత్సరం సంబంధించిన ప్రవేశాల గడువు ఉందని అర్హులైన విద్యార్థులు, యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అ డ్మిషన్లు పొందాలని ఆయన తెలిపారు.

### వైభవంగా ముత్యాలమ్మ పండుశ్రీ

*నేరేడుచర్ల ఆగస్టు17 ప్రభాత వార్త*

నేరేడుచర్లమండలం దిర్శించర్ల గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళలు తెల్లవారుజామునే తలంటు స్నానమాచరించి నైవేద్యంను తయారు చేశారు. కొత్త కుండలో బోనమెత్తుకొని డప్పు వాయిధ్యాల నడుమ నృత్యాలు చేసుకుంటూ గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా గ్రామ దేవతైన ముత్యాలమ్మ గుడికి చేరుకొన్నారు. అమ్మవారి చుట్టూత ప్రదర్శనలు నిర్వహించన అనంతరం నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. గ్రామం మొత్తం ఒకేసారి ముత్యాలమ్మ పండుగను జరుపుకోవడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

# అభివృద్దే మా ప్రభుత్వ ధ్యేయం : ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట, ఆగస్టు 17, ప్రభాతవార్త:**
యాదగిరిగుట్ట పాతగుట్ట రహదారిలో మూడు కోట్ల నిధులతో రెండు కిలోమీటర్ల ఐదు వందల మీటర్ల పొడవు బిటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. కార్యక్రమంలో మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే నా సంకల్పమని అన్నారు. ఆనాడు ఈ వార్డ్ లో ఎంపిటిసి గా నన్ను గెలిపించిన ఘనత మీ వార్డ్ ప్రజలదే అని మీ ఋణం తీర్చుకునే అవకాశం వచ్చిందని తొమ్మిదవ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాతగుట్ట రోడ్డు నిర్మాణం పదేళ్ల నాటి కళ ఈరోజుతో నెరవేరిందని స్థానిక ప్రజలు తమ ఆనంద భావాలను వ్యక్తం చేసారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డోవలప్ మెంట్ కార్పొరేషన్. నిధులతో రూ, మూడు కోట్లతో నిర్మించిన బిటి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు, గ్రామీణ రహదారులకు మహర్దశ ప్రారంభమైందని ప్రతీ గ్రామానికి రోడ్లు వేయిస్తానని ప్రజాపాలన లో ప్రతి సమస్యలను తీర్చిదిద్దే విధంగా చేస్తామని



అన్నారు రోడ్డు ఏర్పాటైతే రవాణా సౌకర్యంతో పాటు విద్యార్థులకు విద్య, వైద్యం, కోసం వెళ్లే ప్రజలకు మేలు జరుగుతుందని తెలంగాణ లో ఆలేరు నియోజకవర్గాన్ని మొదటిస్థానంలో గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని రెండు నెల్లలో రెండు కిలోమీటర్ల ఐదు వందల మీటర్ల రోడ్డు పనులను రెండు నెలలలో పూర్తి చేయిస్తామని హామీఇచ్చారు. నూతనంగా యాదగిరిగుట్ట పట్టణ డ్రైనేజీ ఏర్పాటు కొరకు మొత్తం ఒకే దగ్గరకు చేరే విధంగా (సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్)ను నిర్మించుటకు ముడుకోట్ల ముప్పై ఆరు



లక్షల రూపాయల నిధులు విడుదల చేశామని పట్టణంలో పలు సమస్యలపై ఇరవై ఐదు కోట్ల రూపాయలు ఎస్టిమేట్ వేశామని తెలిపారు. అనంతరం జెట్కా బండి టాంగా పై ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మంగ సత్యనారాయణ, యాదగిరిగుట్ట పట్టణ అధ్యకుడు బంధారపు బిక్షపతి, నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, ఎరుకల హెమెందర్ గౌడ్, పేలిమెల్లి శ్రీధర్ గౌడ్. సీసా కృష్ణ గౌడ్. మాజీ ఎంపిటిసి మధుకర్, మాజీ కౌన్సిలర్ దండబోయిన అనిల్ కుమార్ యాదవ్, బబ్బురి, శ్రీధర్‌గౌడ్, ఎస్ ఈ వెంకటేష్, యాదగిరిగుట్ట మునిసిపల్ కమీషనర్ లింగస్వా మి, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను సాధించాలి : ఎమ్మెల్యే

**ఆలేరు ,ఆగస్టు 17 ,ప్రభాతవార్త:**
సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను సాధించాలని, బహుజనులు రాజ్య అధికారం కోసం పాటుపడాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్య విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం సంఘ సేవకులు, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈసారపు యాదగిరి గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం కు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 16వ శతాబ్దం నాటికి బాహుబలి విప్లవ యోధుడు సర్దార్ పాపన్న, 375 ఏళ్లు దాటిన ఆయన పేరు తెలంగాణలో నేటికీ ప్రజల గుండెల్లో గుర్తుండిపోయారని అన్నారు. బహుజన బిడ్డ ధర్మబిక్షంను స్ఫూర్తి తీసుకోవాలని, ప్రజాపాలన రేవంత్‌రెడ్డి ఒక రెడ్డి అయినా బహుజనులకు పెద్దపీట వేయాలని, విద్య ,ఉద్యోగ ఉపాధి కోసం 42 శాతం చట్టసభ ల్లో ఆమోదం తెలిపి గవర్నర్ ఆమోదం పొంది కేంద్రానికి పంపిన ఘనత రేవంత్‌రెడ్డి సర్కారుదే అని అన్నారు. బహుజనులు కులాలకు, మతాలకు, ఐక్యంతో ఉంటేనే మన హక్కులను సాధించుకోగలుగుతామని తెలిపారు. రేపు జరిగే తెలంగాణ శివాజీ జయంతి వేడుకలు గ్రామ గ్రామాన పండుగల జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఈసారపు యాద



గిరిగౌడ్ మాట్లాడుతూ. గీత కార్మికులకు ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి పడినట్లయితే 10 లక్షలు ఎక్సిగేషియా అందించాలని, మోపే, సేఫ్టీ కిట్లు అందజేయాలని ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య కు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమం లో గొలనుకొండ గౌడ సంఘం అధ్యక్షులు మాటూరు కృష్ణమూర్తి గౌడ్, ఉపాధ్యక్షులు మందారం మధు గౌడ్, ప్రధాన కార్యదర్శి మాటూరి సత్తయ్య, గాయకుడూ కోదాడ శ్రీనివాస్, దుపటి వెంకటేష్, మాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్, మాజీ ఎంపిటిసి అరె ప్రశాంత్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, ఉట్కూరి సురేష్, జహంగీర్, విక్రమ్, దుసరి ఆంజనేయులు, చీర శ్రీశైలం, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# రాజపేటలో పెరిక కులస్తుల సామూహిక బోనాలు



**రాజాపేట, ఆగస్టు 17 ,ప్రభాతవార్త:**
రాజాపేట మండల కేంద్రంలోని పురగిర క్షత్రియ పెరిక కులస్తులు ఆదివారం సామూహికంగా బోనాల పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న పెరిక కులస్తులు ఉదయాన్నే రాజపేటకు చేరుకొని, సాంప్రదాయ దుస్తులు, చీరలు ధరించి నెత్తిన వేప కొమ్మలతో నైవేద్యంతో కూడిన బోనముకుండను పెట్టుకుని ఊరేగింపుగా డబ్బు చప్పులతో గ్రామదేవతలను దర్శించుకొని అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. అమ్మవారికి పలువురు మొక్కులు చెల్లించుకున్నారు. ఎస్సై అనిల్ కుమార్ తో పాటు పెరిక కులస్తుల పెద్దలు నాయకులు ప్రజాప్రతినిధులు కులస్తులు బోనాల ప్రదర్శన వెంట నడిచారు. ప్రతి ఏటా బోనాల పండుగకు గ్రామానికి వచ్చి మొక్కులు చెల్లించుకోవడం బోనం ఎత్తుకోవడం ఎంతో సంతోషాన్ని ఆనందాన్ని కలిగిస్తుందని, తమ కుటుంబాలు గ్రామదేవతల ఆశీర్వాదంతో ఆనందంగా ఉన్నాయని మహిళలు తెలిపారు.

# సుధీర్ కు జాతీయ సోషల్ సామ్రాట్ పురస్కారం ప్రధానం



**ఆలేరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:**
ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామానికి చెందిన సామాజిక సేవ కార్యకర్త గంగాధరి సుధీర్‌కుమార్ కు జాతీయ సోషల్ సామ్రాట్ పురస్కారం లభించింది. సామాజిక సేవలు అందించినందుకు గాను ఆయన ఈ పురస్కారం అందుకున్నారు. హైదరాబాదులోని రవీంద్ర భారతి లో ఆదివారం జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి, సీనియర్ ఆర్టిస్ట్ బాబు మోహన్, మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఇటికాల పురుషోత్తం వైస్ చైర్మన్ హయ్యర్ ఎడ్యుకేషన్ చేతుల మీదుగా శాలువాతో సన్మానం పొంది, జాతీయ సోషల్ సామ్రాట్ అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో అవార్డుప్రధానం చేశారని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృత పరిచేందుకు భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టేందుకుఅందరి సహాయ సహకారాలతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ శ్రీనివాసరాజు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 50 బస్తాల సిమెంటు ఇచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**రాజపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త:**
రాజాపేట మండలం జాల గ్రామంలో వికలాంగురాలు మొగిలి రాజమణికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి తనవంతు సహాయంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీ మేరకు 50 సంచుల సిమెంటు బ్యాగులు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్‌డైరీ డైరెక్టర్ గొల్లపెల్లి రామ్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు కొల్లూరు శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి సత్తిరెడ్డి, గుంటి రామచంద్ర రెడ్డి, ఠాగూర్ బీగం సింగ్, కొన్యాల నాగేశ్వర్ రెడ్డి, బర్మా వరుణ్ కుమార్, బర్మా మధు, మొగిలి చంద్రయ్య, గుర్రాల రాము, బర్మా ఐలయ్య, వేముల రాజ్ వన్, పల్లె సాయిలు తదిరులు పాల్గొన్నారు.

# యాదగిరిశుడిని దర్శించుకున్న తెలంగాణ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ సురేంద్రమోహన్



**యాదగిరిగుట్ట ఆగస్టు 17 ,ప్రభాతవార్త:**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహ స్వామి వారిని తెలంగాణ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ సురేంద్రమోహన్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ ఈఓ వెంకటరవు, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు, అందజేశారు. అనంతరం వేదపండితులతో వేద ఆశీర్వాదం స్వామి వారి లడ్డు ప్రసాదములు అందజేసారు.

# అంగరంగ వైభవంగా పలుగుల మైసమ్మ తల్లి బోనాల పండుగ



**తుర్కపల్లి, ఆగస్టు 17 ,ప్రభాతవార్త :**
తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని పలుకుల మైసమ్మ తల్లి బోనాల పండుగను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలందరూ అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పలుగుల నర్సింగరావు, మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, పాల సంఘం చైర్మన్ పలుగుల భూపాల్, మాజీ చైర్మన్ పలుగుల మల్లేష్, వెంకటేశ్వర్లు మధు ప్రకాష్ రజిని కుమార్ అవినాష్ అవినాష్ మహేందర్ రమేష్ ప్రేమ్ చందర్ రాజేష్ గోనె రవి సంజీవ శ్రీనివాస్ గడీల పాండు ఆకుల శ్రీనివాస్ కొండ బాబు శేఖర్ దుడుక శ్రీరాములు గొర్ల రామచంద్రం కలకొండ వెంకటచారి శ్రీపతి మల్లేష్ చిన్నూరి దానయ్య గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయండి

*తిరుమలగిరి ఆగస్టు 17 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, సమావేశం తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లముల యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరై ఆయన మాట్లాడుతూ సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభ మేడ్చల్ జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, గాజుల రామవరం మహారాజ గార్డెన్ లో ఈనెల 19 నుండి 22 తారీకు వరకు జరుగుతాయని అట్టి మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల పోరాట చరిత్ర కలిగిన పార్టీ అని ఆయన అన్నారు. అనేక కార్మిక పోరాటాలు నిర్వహించిందని, ఎనిమిది గంటల పని దినాల కోసం న్యాయబద్ధమైన వేతనాల కోసం, ఉద్యోగ భద్రత కోసం పోరాడుతూనే, కార్మిక వర్గ చట్టాల సాధనకై కార్మిక వర్గం నిర్వహించిన పోరాటాలకు వెన్ను దన్నుగా నిలిచి నలభై నాలుగు కార్మిక చట్టాల సాధనలో సిపిఐ తన వంతు పాత్ర పోషించిందని అన్నారు.రైతు సంఘాల ద్వారా దున్నేవారికి భూమి అనే నినాదంతో పాటు రైతు పండించిన పంటకు న్యాయమైన ధరల కోసం పోరాటాలు నిర్వహించింది. మహిళా సంఘాలను,విద్యార్థి సంఘాలను, యువజన సంఘాలను ఏర్పాటు చేసి వారిలో చైతన్యం నింపి వారిని హక్కుల సాధనకై విశేషమైన కృషిని సల్పించి,స్వాతంత్ర ప్రజాసంఘాలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా ప్రజా సమస్యలను పరిష్కారం కోసం దోహద పడింది. 1936 సంవత్సరం నుండి సిపిఐ ప్రధాన కార్యదర్శి పిసి జోషి



నాయకత్వంలో నిర్వహించిన పోరాటాలు అనేకమంది చిత్రహింసల పాలై జైలుకు వెళ్లారు. వేలాదిమంది త్యాగాలు చేశారు. అనంతరం స్వాతంత్రం వచ్చిన తర్వాత పార్లమెంట్లో ప్రధాన ప్రతిపక్ష పాత్రను పోషించి భూసంస్కరణ సాధించి అమల్లోకి తెచ్చింది.స్వాతంత్ర పోరాటం మరియు తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి పేద ప్రజలకు లక్షల ఎకరాల భూమిని పంచింది. గత మహాసభల నుండి ఇప్పుడు జరిగే మహాసభల వరకు పాలకవర్గాలతో ప్రజా సమస్యలపై పోరాటాలను రివ్యూ చేసుకొని ఈ మహాసభ భవిష్యత్ పోరాటాలను రూపొందించనుంది. కావున పెట్టి మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఫయాజ్ , గిరిజన సమాఖ్య తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ మనోజ్ కుమార్, కందుకూరు రవి,బోండ్ల వెంకన్న , శ్రీరాముల,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో కుక్కల స్వైర విహారం

*పెన్ పహాడ్, ఆగస్టు 17( ప్రభాత వార్త )*

పెన్ పహాడ్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో వీధి కుక్కల బెడద ఎక్కువైంది. ఇవి గుంపులుగా తిరుగుతూ ప్రజలను, ముఖ్యంగా పిల్లలను, మహిళలను, వృద్ధులను భయపెడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో కుక్కలు దాడులు కూడా చేస్తున్నాయి. వీధి కుక్కల సమస్య గ్రామీణ ప్రాంతాలలో ఒక పెద్ద సమస్యగా మారింది. ప్రజలు వీధుల్లో తిరగడానికి కూడా భయపడే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా రాత్రి సమయాల్లో వీధి కుక్కల బెడద మరింత ఎక్కువ అవుతుంది. వీధి కుక్కలు గుంపులుగా తిరగడం వల్ల ప్రజలు ముఖ్యంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు బయటకు



వెళ్లాలంటే భయపడుతున్నారు.కొన్ని సందర్భాల్లో వీధి కుక్కలు ప్రజలపై, ముఖ్యంగా చిన్న పిల్లలపై దాడి చేస్తున్నాయి.సంబంధిత అధికారులు స్పందించాలి:ఈ సమస్యను పరిష్కరించడానికి గ్రామ పంచాయతీలు, ఇతర సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలి.

## జియో సిగ్నల్స్ లేక అవస్థలు

*పెన్ పహాడ్, ఆగస్టు 17( ప్రభాత వార్త)*

పెన్ పహాడ్ మండల కేంద్రంలో ఒక ఏడాది కాలంగా జియో సిగ్నల్ లేక వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. గ్రామంలోని వినియోదారులందరూ కూడా ఇతర పోర్టులోకి మారారు. ఇక్కడి మండల కేంద్రంలో ఉద్యోగాలు చేస్తున్నవారు నానా అవస్థలు పడుతున్నారు. వ్యాపారాలు సైతం కుదేలవుతున్నాయి వివిధ గ్రామాల నుండి మండల కేంద్రంలోకి వచ్చి వ్యాపార లావాదేవీలు చేసేవారు ఫోన్ పే గూగుల్ పే వాడదామంటే జియో సిగ్నల్ రాక మండల కేంద్రంలోని వ్యాపారాలు సైతం దివాలా తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫోన్ పే గూగుల్ పే పనిచేయక లావాదేవీలు జరగక వ్యాపారాలు సైతం కుదేలవుతున్నాయి. కావున త్వరగా పరిష్కారం చెప్పగలరని వినియోగదారులు కోరుతున్నారు.

## అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరి పై ఉండాలి

*సూర్యాపేట టౌన్, ఆగస్ట్ 17, ప్రభాతవార్త*



:అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరి పై ఎల్లవేళలా ఉండాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లో సీతారాంపురం నాంచారమ్మ నగర్ లో ఉన్న శ్రీశ్రీశ్రీ నాంచారమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ చల్లని తల్లి ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ముఖ్యఅతిథిగా వచ్చిన నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు మాజీ కౌన్సిలర్ కుంభం రేణుక, శ్రీ శ్రీ నాంచారమ్మ దేవాలయ చైర్మన్ కుంభం రాజేందర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాగుల వాసు, కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షులు ఎలిమినేట్ అభినయ్, జావిద్ బేగ్, అన్నమయ్య రాము, మన్యం మల్లేష్ యాదవ్, కోల నాగరాజ్, కోడి శివ, మొగిలి లింగయ్య, వెలుగు ఉప్పలయ్య, శ్రీరామ శ్రీను, వెలుగు యాదగిరి, రాచూరి శ్రీనివాస్, వెంకన్న, యాట వెంకన్న, కంది రవి, వెలుగు రవి, నారాయణ చారి, చెరుకు సాయి, సైదులు, వెంకన్న, హరి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున తరలివచ్చిన బోనాలు

*సూర్యాపేట టౌన్, ఆగస్ట్ 17, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో గల శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. 29వ వార్డు నుండి మాజీ కౌన్సిలర్అనంతుల యాదగిరి ఆధ్వర్యంలో శివ సత్తుల నృత్యాలతో మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.భక్తుల పాలిట కొంగు బంగారమైన ముత్యాలమ్మ ఆశీస్సులతో ప్రతి ఏడాది తమ వార్డు నుండి ఘనంగా పెద్ద ఎత్తున బోనాలతో అమ్మవారి దర్శనానికి వస్తున్నట్లు తెలిపారు.బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ నాగరాజు, గోపగాని నాగరాజు, నర్సింగ్ మల్సూర్, రాపర్తి శ్రీను, కుంచం గోపమ్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరి పై ఉండాలి

*సూర్యాపేట టౌన్, ఆగస్ట్ 17, ప్రభాతవార్త:*

అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరి పై ఎల్లవేళలా ఉండాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లో సీతారాంపురం నాంచారమ్మ నగర్ లో ఉన్న శ్రీశ్రీశ్రీ నాంచారమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు మాజీ కౌన్సిలర్ కుంభం రేణుక, శ్రీ శ్రీ నాంచారమ్మ దేవాలయ చైర్మన్ కుంభం రాజేందర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాగుల వాసు, కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షులు ఎలిమినేట్ అభినయ్, జావిద్ బేగ్, అన్నమయ్య రాము, మన్యం మల్లేష్ యాదవ్, కోల నాగరాజ్, కోడి శివ, మొగిలి లింగయ్య, వెలుగు ఉప్పలయ్య, శ్రీరామ శ్రీను, వెలుగు యాదగిరి, రాచూరి శ్రీనివాస్, వెంకన్న, యాట వెంకన్న, కంది రవి, వెలుగు రవి, నారాయణ చారి, చెరుకు సాయి, సైదులు, వెంకన్న, హరి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త



## సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయండి

*తిరుమలగిరి ఆగస్టు 17 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, సమావేశం తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లముల యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరై ఆయన మాట్లాడుతూ సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభ మేడ్చల్ జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, గాజుల రామవరం మహారాజ గార్డెన్ లో ఈనెల 19 నుండి 22 తారీకు వరకు జరుగుతాయని అట్టి మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల పోరాట చరిత్ర కలిగిన పార్టీ అని ఆయన అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఫయాజ్ , గిరిజన సమాఖ్య తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ మనోజ్ కుమార్, కందుకూరు రవి,బోండ్ల వెంకన్న , శ్రీరాములు,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## జాంబవంత యూత్ క్లబ్ నూతన అధ్యక్షునిగా తడకమళ్ళ మల్లికార్జున్ ఎన్నిక.

*.తుంగతుర్తి . ఆగస్టు 17*



మండల కేంద్రంలో జాంబవంత యూత్ క్లబ్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ నూతన అధ్యక్షునిగా తడకమళ్ళ మల్లికార్జున్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం మాజీ తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని అభినందించి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాంబవంత యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి గురించి మాట్లాడే అర్హత కూసుకుంట్లకు లేదు

**సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త**

నిత్యం మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గురించి మాట్లాడే అర్హత కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి లేదని పలువురు కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం నారాయణపురంలో విలేకర్లతో మాట్లాడుతూ గత 10 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన కూసుకుంట్ల ఈ ప్రాంత అభివృద్ధికి ఏమి చేయలేదన్నారు. అది కొంత అభివృద్ధి చెందిందంటే అది కేవలం రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతోనే సాధ్యమైందన్నారు. ఉప ఎన్నికల సమయంలో వచ్చిన నిధులు తప్పా అతను సాధించుకొచ్చిన నిధులు లేవన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి శాఖపై ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి అభివృద్ధి దిశగా రాజగోపాల్‌రెడ్డి



అడుగులు వేయడాన్ని జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి కరంటోతు భిక్షపతి నాయక్, ఏపూరి సతీష్, నోముల మాధవరెడ్డి, వాంకుడోతు బుజ్జి నాయక్, ఉప్పల లింగస్వామి, దోనూరి జైపాల్‌రెడ్డి, వెలిజాల రామచంద్రం, కొనెరెడ్డి నర్సింహ, జక్కిడి చంద్రారెడ్డి, కోడూరి బీరయ్య, సుక్క స్వామి, పోలగోని వెంకటేశం, బాలగోని మల్లేశం, వాంకుడోతు నాను నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# వంతెన నిర్మాణం చేపట్టాలి

**సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం-జనగాం గ్రామాల మధ్య గల వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి విప్లవ్ మాట్లాడుతూ గతంలో వాగు మధనయలో నీరు ప్రవహించేలా డ్రైనేజి పైపులు వేశారన్నారు. కానీ అవి నేడు కుండిపోయి నీరు పూర్తిగా రోడ్డుపై నిలుస్తున్నాయన్నారు. రాత్రి సమయాల్లో రోడ్డుపై పేరుకపోయిన మట్టి ది బ్బలతో ప్రమాదం చోటు చేసుకుంటుందన్నారు. వెంటనే రోడ్డుపై వంతెన నిర్మాణం చేపట్టి రాకపోకలను సుగమం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య మండల కన్వీనర్లు శనిగల నరేష్, ఐతరాజు కిరణ్, కొండూరి వంశీ, నాతి సైదులు, కొండూరి రవి, కప్పల అరుణ్, కొండూరు రాజు, ఈసారపు నవీన్, కప్పల దినేష్, శనిగల మహేష్, మణి తదితరులున్నారు.

# గుండ్రాంపల్లిలో వైభవంగా శ్రీకంఠమహేశ్వర స్వామి బోనాలు

**చిట్యాల రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీకంఠమహేశ్వర స్వామి బోనాలు ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి.



మహిళలు సంప్రదాయ దుస్తులను ధరించి, బోనాలను ప్రత్యేకంగా అలంకరించుకొని తలపై బోనాలు మోసుకొచ్చారు. కొబ్బరికాయలు కొట్టి, స్వామివారికి నైవేద్యాన్ని సమర్పించారు. దీంతో భక్తుల జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. స్వామి వారిని దర్శించుకోవడానికి గౌడ కులస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో నిర్వహించే కాటమయ్య స్వామి బోనాలు గ్రామంలోని ముఖ్య సంప్రదాయంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పాలకవర్గం, కుల పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# డీసీసీబీ, సహకార సంఘాల పదవీకాలం మరోసారి పొడిగింపు

**చిట్యాల రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త**

: ఉమ్మడి నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) పాలకవర్గంతో పాటు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలకవర్గాల గడువును ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 2020 ఫిబ్రవరిలో ఎన్నికలు జరిగాయి. ఈ ప్రక్రియ ముగిసిన వెంటనే సహకార సంఘాలతో పాటు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సైతం బాధ్యతలు చేపట్టారు. ఈ పాలకవర్గాల పదవీకాలం ఫిబ్రవరి14తో ముగిసింది. ఆనాటి పరిస్థితుల దృష్ట్యా ఎన్నికలు నిర్వహించే అవకాశం లేకపోవడంతో ప్రభుత్వం పీఏసీఎస్, డీసీసీబీల పదవీకాలాన్ని ఆరు నెలలు పొడిగించింది. ఈ పదవీకాలం సైతం గురువారంతో ముగిసింది. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ప్రక్రియ ప్రారంభం కావడంతో ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ఎన్నికలు నిర్వహించడం కష్టమవుతుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రెండోసారి పదవీకాలం పొడిగించాల్సి వచ్చిందని భావిస్తున్నారు. దీంతో ఎన్నికలా?.. లేక పొడిగింపా?" అన్న సందిగ్ధానికి తెరపడింది. తాజాగా ప్రభుత్వం మరోసారి పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈనేపథ్యంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకుతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గాలు మరో ఆరు నెలలు పదవిలో కొనసాగుతారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 107 పీఏసీఎస్‌లు ఉన్నాయి. ఇటీవల అన్ని జిల్లాల డీసీవోలతో రాష్ట్ర సహకార శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో పాలకవర్గాల గడువు పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో పనితీరు సరిగా లేని లేదా అనర్హత వేటు పడే పాలకవర్గాలను తొలగించి, వాటి స్థానంలో స్థానిక ఎమ్మెల్యేలు-అధికార పార్టీ నేతల సిఫారసులపై పర్సన్ ఇన్‌ఛార్జ్‌లను నియమించే అవకాశమున్నట్లు సమాచారం. త్వరలోనే డీసీవోలు ఆయా సంఘాల జాబితా సిద్ధం చేయనున్నట్లు తెలిసింది.పాలకవర్గాల పదవీకాలం పొడిగింపు పట్ల హర్షం!! ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్, ఉమ్మడి నల్గొండ జిల్లా రాష్ట్రంలో డీసీసీబీలతోపాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల పదవీకాలాన్ని రెండోసారి పొడిగించిడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో రైతులకు మరికొంత కాలం సేవలు చేసే అవకాశం తమకు దక్కిందని అన్నారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**కట్టంగూర్, ఆగస్టు 17, ప్రభాతవార్త**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375వ జయంతి ఉత్సవాలకు కురుమర్తి రోడ్డులో శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయం వద్ద గల శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద నిర్వహించనున్నట్లు మండల గౌడ యువజన సంఘం అధ్యక్షులు ఎరుకల లక్ష్మీ నారాయణ గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం కట్టమూరు మండల కేంద్రంలో జరిగిన మండల గౌడ యువజన సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల గౌడ కుటుంబ సభ్యులు, అదేవిధంగా బహుజన బంధువులు, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కట్టంగూరు పట్టణ గౌడ యువజన సంఘం అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన కానుగు శ్రీను గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో గౌడ యువజన సంఘం కట్టంగూరు పట్టణ అధ్యక్షులు కానుగు శ్రీను గౌడ్, ఐతగోని సైదులు గౌడ్, ఐతగోని సతీష్ గౌడ్, ఐతగోని శివ గౌడ్, యరకల మల్లేష్ గౌడ్, యర్కల విజయ్ గౌడ్, పోగుల యాదగిరి గౌడ్, పోగుల నరేష్ గౌడ్, కొంపెల్లి నాగరాజు గౌడ్, బొమ్మగాని మహేష్ గౌడ్, పొడిచేటి రాజు గౌడ్, కొండా వెంకన్న గౌడ్, రమేష్ గౌడ్, మద్దెల శివ గౌడ్, మద్దెల రాము, పలుస సందీప్, ఎరుకల లక్ష్మీ నారాయణ గౌడ్, పామనగుండ్ల నవీన్ గౌడ్, శిగ శ్రీను , పొడిచేటి కృష్ణ, గోపి, యర్కల తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

సాధించేలా సమాయత్తం చేస్తాం అని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మీ పంచాయతీకి వచ్చిన నిధులు.. ఖర్చయిన రూపాయలు ఇప్పుడు మీ చేతుల్లోనే

**చిట్యాల రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త**

:గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం వివిధ పథకాల కింద కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నాయి. అయితే తమ గ్రామానికి డబ్బు ఎంత వచ్చింది? ఏ పనులకు ఖర్చు అవుతోంది? పనులు ఎక్కడ జరిగాయి? అనే విషయాలు సాధారణ గ్రామస్తులకు తెలియవు. ఈ లోటును పూడ్చేందుకు ప్రభుత్వం మేరీ పంచాయతీ యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. పంచాయతీరాజ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీ తనం పెంచడమే కాకుండా, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే దీని లక్ష్యం. ఈ యాప్ ద్వారా గ్రామ పంచాయతీ ఆదాయ-వ్యయాలు, నిధుల కేటాయింపులు, వాటి వినియోగం వంటి పూర్తి సమాచారం తెలుసుకోవచ్చు. జీపీఎస్ సౌకర్యంతో పనులు ఎక్కడ జరుగుతున్నాయి, ఏ దశలో ఉన్నాయో, ఇప్పటివరకు ఎంత ఖర్చు చేశారో కూడా స్పష్టంగా కనిపిస్తుంది. గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్ డౌన్లోడ్ చేసి, మొబైల్ నంబర్‌తో లాగిన్ అయితే.. రాష్ట్రం, జిల్లా, మండలం ఎంచుకున్న వెంటనే తమ గ్రామ పంచాయతీకి సంబంధించిన సమగ్ర వివరాలు తెరపై అందుబాటులోకి వస్తాయి.

# జాతీయ తైక్వాండో పోటీలకు ఎంపికైన కెవిన్

**చిట్యాల రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త**



:చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఎద్ద కెవిన్ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యాడు. ఆగస్టు చివరి వారంలో ఒడిశాలో జరగనున్న సబ్ జూనియర్ అండర్-21 కిలోగ్రాముల విభాగ పోటీలలో తెలంగాణ తరపున ఆయన పాల్గొననున్నాడు. ఆగస్టు 17న రాష్ట్ర స్థాయి చాంపియన్‌షిప్‌లో విజయం సాధించి అర్హత పొందాడు. ఈ విజయంపై కెవిన్ తల్లిదండ్రులు ఎద్ద నరేష్-ఫీబీ ఆనందం వ్యక్తం చేశారు. బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ కోచ్ రంజిత్‌కుమార్ మాట్లాడుతూ కెవిన్ ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి, జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించడం తెలంగాణకు గర్వకారణం అని అభినందించారు.

# ఏడు బావులలో గల్లంతైన యువకుడి మృతుదేహం లభ్యం

**గంగారం ఆగస్టు 17 ప్రభాతవార్త**

ఏడు బావుల జలపాతంలో శనివారం రాత్రి గల్లంతైన విషయం తెలిసిందే ఎట్టకేలకు గంగారాం ఎస్ ఐ రవికుమార్ గజ ఇతగాళ్లను పెట్టి ప్రవీణ్ కుమార్ మృత దేహాన్ని వెలికితీశారు గంగారం మండలం పందెం శివారులో ఏడుబావుల జలపాతంలో ఇది ప్రమాదకరమైన జలపాతం సందర్శనకు ఎలాంటి అనుమతులు లేవని గూడూరు సిఐ సూర్యప్రకాష్.గంగారం ఎస్ ఐ రవికుమార్ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన పర్యాటకులు పోలీసుల కాళ్ల కప్పి జలపాతం వద్దకు వెళ్లి ప్రాణాలు కోల్పోతున్నారు

# ఉజ్వల భవిష్యత్తును నిర్మిద్దాం కలసి ముందుకు సాగుదాం









*గట్టుప్పల్ ప్రభాతవార్త*

ఈ ఎల్ వి ఫౌండేషన్ అధినేత భాస్కర్హైదరాబాద్ సమీపంలోని ఒక చిన్న గ్రామం నుంచి నా వినమ్ర ఆరంభం జరిగింది. అక్కడి నుంచి అనేక మంది ఎదుర్కొంటున్న సవాళ్లను నేను దగ్గరగా చూసాను. ఆ అనుభవమే సమానమైన, సమృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించాలనే నా అచంచలమైన సంకల్పానికి పునాది అయింది. 2009లో స్థాపించబడిన నిలిజు బిలివీగేశి రెండు ముఖ్యమైన లక్ష్యాలతో ఏర్పడింది: రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామిగా నిలవడం మరియు ఆ విజయాన్ని సమాజ అభ్యున్నతికి వినియె వాగించడం. వైవిధ్యమే మా ఎదుగుదలకు మూలస్తంభం. రియల్ ఎస్టేట్తో మొదలైన మా ప్రయాణం, విద్య, అతిథ్యసత్కారం, సినిమా నిర్మాణం, ఈవెంట్స్, వినోదం, ఆధునిక భద్రతా సేవలు, మైనింగ్, ఆరోగ్యరంగం వరకు విస్తరించింది. అయితే మా దృష్టి ఇక్కడితో ఆగిపోదు. ప్రతి రోజు అవసరాల నుంచి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాల వరకు, అన్ని రంగాలలో నిలిజు బిలివీగేశి తన ముద్ర వేసి, లక్షలాది ఉద్యోగావకాశాలు సృష్టించి, అనేక మంది కలలను నెరవేర్చే భవిష్యత్తు మా స్వప్నం. నిలిజు బిలివీగేశిను ఉద్యోగులు అత్యంత ఇష్టపడే సంస్థగా నిలిపింది దాని సంస్కృతి. ఇక్కడ ఉద్యోగులను కుటుంబ సభ్యుల్లా చూసుకుంటారు. సామాజిక బాధ్యత మా ప్రధాన తత్వాలలో ఒకటి. ఉచిత క్యాన్సర్ చికిత్స, ఉచిత తాగునీరు, కోవిడ్ సమయంలో సహాయం, కేరళ వరద బాధితులకు సహాయం, ఉచిత విద్య, ఉచిత అంబులెన్స్ సేవలు, పవిత్ర స్థలాల అభివృద్ధికి తోడ్పాటు – ఇవన్నీ సమాజానికి తిరిగి ఇవ్వాలనే మా నిబద్ధతకు ప్రతిబింబం. ముందు చూపుతో, నిలిజు బిలివీగేశి వృద్ధి, ఆవిష్కరణ, సానుకూల ప్రభావం పట్ల ఎప్పటికీ కట్టుబడి ఉంటుంది.!!! కలసి ఒక ఉజ్వల భవిష్యత్తును నిర్మించడానికి మాతో చేరాలని మేము మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం.

# యదేచ్ఛగా ఇసుక ను తోడేస్తున్న అక్రమార్కులు





*గుండాల ,ఆగస్టు 16 ప్రభాతవార్త*

: గుండాల మండలంలోని కొన్ని గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతుంది .ప్రభుత్వం ఒకవైపు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులకు ఎటువంటి ఇసుక కొరత ఏర్పడకుండా పక్కా ప్రణాళికతో ఇసుకను సరఫరా చేసేందుకు సన్నద్ధం అవుతుంది. ఇది ఇలా ఉంటే మండలంలోని బండ కొత్తపల్లి గ్రామం నుంచి ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతుంది ఈ గ్రామంలోని బిక్కేరు వాగు నుంచి రాత్రి వేళల్లో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండానే దర్జాగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతుంది. ఇటీవల విధుల్లో చేరిన ఎస్సై ప్రత్యేక దృష్టి సారించి ఇసుక అక్రమ రవాణాపై కొరడా ఝళిపించేందుకు రంగంలో దిగడంతో అక్రమార్కులు అడ్డంగా దొరికిపోతున్న సంఘటనలు సైతం లేకపోలేదు. గత కొంతకాలంగా బండ కొత్తపెల్లి బిక్కేరు వాగు నుంచి ఇతర ప్రాంతాలకు అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్న సంబంధిత అధికారులు అటువైపు దృష్టి సారించడం లేదని ఆ గ్రామ స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా సాహసం చేసి ఇసుక అక్రమ రవాణా పై సంబంధిత అధికారులకు సమాచారం చేరవేస్తే ఫిర్యాదారుల పేర్లే అక్రమార్కులకు తక్షణమే చేరుతుండడంతో పరిస్థితి మరింత గందరగోళంగా మారుతుంది. ఇసుక దోపిడీపై ప్రభుత్వం తరచూ గట్టిగా హెచ్చరికలు జారీచేసినా, గ్రామీణ ప్రాంతాల్లో మాఫియా పంజా విప్పి దోపిడీకొనసాగిస్తూనే ఉంది. ప్రధానంగా గుండాల మండలంలోనిబండకొత్తపల్లి బిక్కేరు వాగు ప్రాంతం ఇసుకమాఫియాకు కంచుకోటగా మారింది. ప్రభుత్వం పేదలకు ఇండ్ల నిర్మాణానికి సహకారంఅందించాలనే సంకల్పంతో ఇసుకను ఉచితంగా సరఫరాచేయాలనే నిర్ణయం తీసుకుంది. కానీ, ఆ పేరుతోనేమాఫియా అడ్డదిడ్డంగా రవాణా చేస్తోంది. లబ్ధిదారుల కోసం అనుమతులు పొందిన కొద్దిమందిపేర్లను బహిరంగంగానే వాడేస్తూ, పెద్ద ఎత్తున ట్రాక్టర్లు అక్రమంగా నడుస్తున్నాయి. రాత్రి వేళల్లో ప్రత్యేకంగా ట్రాక్టర్ కాన్వాయ్ల రూపంలోట్రాక్టర్లు బయలుదేరుతున్నాయి. ఈ గ్రామం నుంచి మండల పరిధితో పాటు ఇతర మండలాలకు జోరుగా ఇసుక అక్రమ రవాణా రాత్రివేళల్లో గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతుంది.

# బీబీనగర్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

*బీబీనగర్, ఆగస్టు 17 ప్రభాతవార్త:*

బీబీనగర్ పట్టణ అభివృద్ధి పై బీఆర్ఎస్ పార్టీ చర్చకు సిద్ధమా అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన చార్జిషీట్ పై బహిరంగ చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. పది ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీబీనగర్ పట్టణానికి చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పట్టణ అభివృద్ధి కోసం మూడు కోట్ల 30 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన ఘనత భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజలను మభ్య పెట్టేందుకు కొత్తగా డ్రామా ఆడుతున్నారని అన్నారు. బీబీనగర్ పెద్ద చెరువులో డ్రైనేజ్ నీరు కలవకుండా కోటి రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులపై విమర్శలు చేసి తమ విమర్శల వల్లే పనులు మొదలైనట్టు చెప్పుకోవడానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తుందని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా నిరుపేదలకు ఇవ్వకుండా నేడు డబుల్ బెడ్ రూమ్ ల పై మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. ఎన్నికల ముందు ఆర్భాటంగా డ్రా తీసి లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేని బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఉన్నదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రోడ్లను బాగుచేసి, కొత్త రోడ్లను వేయడంలో ముందంజలో ఉన్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ క్వార్టర్స్ వద్దగల ప్రభుత్వ స్థలాన్ని ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఉన్నదని అన్నారు. త్వరలోనే ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పక్షాన చర్యలు తీసుకుంటుందని దానికి అన్ని పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ధనాన్ని నిరుపయోగంగా మారుస్తూ డంపింగ్ యాడ్ లు నిర్మించినది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అన్నారు. దీనిపై బీఆర్ఎస్ సమాధానాలు చెప్పాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన పరిస్థితి ఏనాడు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగ అవకాశాలు కల్పించిందని అన్నారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం చెంది కాంగ్రెస్ పార్టీపై నిందలు వేయడం మానుకోవాలని అన్నారు. పట్టణ కేంద్రంలోని ఎమ్మెస్ ఎన్ రసాయన పరిశ్రమ కాలుష్యం వెదజల్లుతుంటే పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ఏమీ చేయలేని బీఆర్ఎస్ ప్రభుత్వం నేడు కాలుష్యంపై మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రసాయన పరిశ్రమను ఎత్తివేయాలని ధర్నా చేసింది అని గుర్తు చేశారు. గత సంవత్సరాలలో వెంచర్లల్లో పార్కు స్థలాల లను అమ్ముకున్న వారే నేడు మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు ఇంటి నంబర్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో స్మశాన వాటికలను ఏర్పాటు చేయలేకపోయారు చెప్పాలని అన్నారు. బీబీనగర్ పెద్ద చెరువు సుందరీకరణ తో పాటు చెరువు అభివృద్ధికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కట్టుబడి ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రానున్న స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కొత్త డ్రామాలు మొదలు పెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజలు బీఆర్ఎస్ తప్పుడు ప్రచార మాటలు నమ్మరని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ దుందుభి మోగిస్తుందని అన్నారు.



## ముత్యాలమ్మ దయతో అందరూ చల్లగా ఉండాలి



**హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 17, ప్రభాతవార్త :**
గ్రామదేవత ముత్యాలమ్మ తల్లి దయతో అందరూ సుభిక్షంగా చల్లగా ఉండాలని భారీ నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి ముత్యాలమ్మ జాతర సందర్భంగా గ్రామ దేవత పోచమ్మ తల్లి ముత్యాలమ్మ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనం తరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖశాంతు లతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. హుజూర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధికి అమ్మ ఆశీస్సు లు తోడైతే మరింత అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. దేవాలయ అభివృ ద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చా రు. జాతర సందర్భంగా కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి అభి నందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పూలమాల శాలువాతో ప్రత్యే కంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, ఐఎన్టి యుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వేముల నరసయ్య, తండు ప్రసా ద్ గౌడ్, కోతి సంపత్ రెడ్డి, జెఎస్డి సైదులు, జక్కుల వీరయ్య, రామి శెట్టి రాము సిఐ జి చరమంద రా జు, ఆలయ కమిటీ నిర్వాహకు లు, స్థానికులు పాల్గొన్నారు

## వివాహ వేడుక హాజరైన పద్మ సీడ్స్ అధినేత



**మఠంపల్లి. ఆగస్టు17 ప్రభాతవార్త:**
మఠంపల్లి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకకు పద్మ సీడ్స్ అధినేత అల్లు హనిమిరెడ్డి హాజరయ్యారు కిష్టాపురం గ్రామానికి చెందిన ప్రముఖ రైతు చీమల మర్రి గోవిందరెడ్డి కుమారుడి వివాహ వేడుకకు హాజరైన ఆయన నూతనంగా వివాహం చేసుకున్న దంపతులను ఆశీర్వదించారు. వివాహ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు

## జవాన్ అనిల్ మృతికి దక్కని గౌరవం

### అనిల్ మృతి పట్ల స్పందించని రాష్ట్ర ప్రభుత్వం

### గిరిజన నాయకులు అజ్మీరా వీరన్న

**కారేపల్లి: ఆగస్టు 17 ప్రభాతవార్త**
సింగరేణి మండలం సూర్య తండా గ్రామానికి చెందిన జవాన్ అనిల్ మృతికి సరైన గౌరవం దక్కలేదని ప్రభుత్వం స్పందించలేదని గిరిజన సంఘం నాయకులు అజ్మీర వీరన్న అన్నారు. కారేపల్లి లో ఆదివారం మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా సైన్యంలో పనిచేసే విధుల నిర్వహణలో ప్రాణం కోల్పోయిన వీర జవాన్ కు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. జవాన్ అనిల్ కు గత రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని భార్య కూతురు 8నెలల బాబు ఉన్నట్టు తెలిపారు. తండ్రి ఒక సంవత్సరం క్రితం అనారోగ్యం కారణంగా మృత్యువాతకు గురయ్యారు. అప్పటి నుండి తల్లి, భార్య కు అన్నీ తానై చూసుకుంటున్న ఒక్కసారిగా ఆపరేషన్ లో మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటు ఏర్పడిందన్నారు. జవాన్ మృతి పట్ల ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలామా లంబాడా అన్నీ సంఘాల ఐక్య కార్యచరణ రూపొందిస్తున్నామన్నారు. ప్రభుత్వం తక్షణమే ఆ కుటుంబానికి జరిగిన నష్టాన్ని గుర్తించి పూరించాలని ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కుటుంబ పోషణకు ఐదు ఎకరాల భూమి ఇంటి స్థలం కేటాయించాలని అన్నారు. పైన తెలిపిన డిమాండ్లు ప్రభుత్వం నెరవేరని క్రమంలో నిరసన లో భాగంగా సింగరేణి మండలం ఓ రోజు బంద్ కు పిలుపునివ్వడంతోపాటు కారేపల్లి రోడ్డు లో రాస్తారోకో, సింగరేణి మండల కేంద్రం లో నిరసన దీక్షలు చేపడతామన్నారు. బాధిత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## 7వ విడత కంటివైద్యశిబిరం విజవంతం



**గట్టుప్పల్, 17ఆగష్టు, ప్రభాతవార్త:**
గట్టుప్పల్ మండల కేంద్రంలో 7వ విడత ఉచిత కంటి వైద్యశిభిరం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫీనిక్స్ ఫౌండేషన్, హైద్రాబాద్‌లోని శంకర కంట ి ఆసుపత్రి సౌజన్యంతో ఈ శిభిరం ఏర్పాటు చేశారు. స్థానిక నాయకులు జ్యోతి



ప్రజ్వలనచేసి శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం సుశీలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ 7వ విడత శిభిరంలో 472 మందికి పరీక్షలు నిర్వహించగా, అందులో 87మందికి కంటి శస్త్రచికిత్సలు అవసరం ఉండటంతో వీరిని వెంటను హైద్రాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రికి తరలించారు.. ఇప్పటికే మునుగోడు నియోజవర్గ వ్యాప్తంగా నిర్వహించిన 6 విడతల శిభిరాలలో4355 మందికి కంటి పరీక్షలు జరిపి, 1015మందికి విజయవంతంగా కంటి ఆపరేషనన్లు పూర్తి చేశారు. గ్రామస్తులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శిభిరాన్ని విజయవంతం చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు.

## జిపి కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**మర్రిగూడ, 17ఆగష్టు, ప్రభాతవార్త:**



మర్రిగూడ మండలంలో వివిద గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, సిఐటియు మండల కమిటీ సమావేశం రామావత్ రాజునాయక్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి యాదయ్య హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, రెండుజతల బట్టలు, శానిటైజర్స్, గ్లౌజులు, బూట్లు, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. యూనియన్ జిల్లా 7వ మహాసభ కనగల్లు మండలకేంద్రంలో ఈ నెల 20న జరుగుతుందని మండలంనుండి పదిమంది డెలిగేషన్ ప్రతినిధులను పంపించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సల్వోజు రామలింగాచారి, యూనియన్ మండల నాయకులు ఊరిపక్క లింగయ్య, జిల్లా అమృత, ఏరుకొండ రాఘవేంద్ర, ఒంపు ముత్తమ్మ, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలను చేపట్టండి



**కామేపల్లి, ఆగష్టు 17 ప్రభాతవార్త:**
భారీ వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో పారి శుద్ధ పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్వ హించాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలను చేప ట్టాలని సిపిఎం రాష్ట్ర నాయకులు పొ న్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సిపిఎం కామేపల్లి మండల కమిటీ సమావేశం పార్టీ మండల కమిటీ సభ్యులు బా లకృష్ణ అధ్యక్షతన కామేపల్లి లో సిపిఎం కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశం లో రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వర రావు మాట్లాడారు. వర్షాల మూలంగా దెబ్బతిన్న రహదారులకు మరమ్మత్తు ప నులు నిర్వహించాలని కోరారు. విష జ్వరా ల బారిన పడకుండా ప్రజలను ఎప్పటిక ప్పుడు కాపాడాలని కోరారు. వానలు, వర దల వలన నష్టం వాటిల్లకుండా అధికార యంత్రాంగం చర్యలను చేపట్టాలని కోరా రు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా నా యకులు మెరుగు సత్యనారాయణ, కొండ బోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, మండ ల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి, మం డల నాయకులు బాదావత్ శ్రీనివాస్, కి న్నెర రామచంద్రయ్య, రాయల సత్యనారా యణ, బావ్ సింగ్, నాగభూషణ్, సత్యం, ఆర్ ఎం లక్ష్మి ్మ, కొండలు పాల్గొన్నా రు.

## వెంకటేశ్వరరావును పరామర్శించిన ఎమ్మెల్యే కనకయ్య



**కామేపల్లి, ఆగష్టు 17 ప్రభాతవార్త :**
కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామా నికి చెందిన సిపిఐ పార్టీ మండల కార్య దర్శి పుచ్చకాయల వెంకటేశ్వరరావు ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివా రం పరామర్శించారు. పుచ్చకాయల వెంకటేశ్వరరావు సతీమణి గురవమ్మ ఇటీవల మరణించడంతో వెంకటేశ్వరరావును ప రామర్శించి మనోధైర్యం కల్పించారు. గుర వమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఓబిసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఏపూరి పెద్ద మల్లికార్జున రావు, నల్లమోతు రవి, పుచ్చ కాయల చిన్న వెంకటేశ్వర్లు, నల్లమోతు మురళి, పుచ్చకాయల ప్రభాకర్ రావు, నల్ల మోతు వెంకట నరసయ్య, గోసి నారాయణ రావు, పుచ్చకాయల రమేష్, వంకాయల పాటి ప్రసాద్, పుచ్చకాయల అప్పారావు తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది. అదేవిధంగా పుచ్చకాయల వెంకటేశ్వర రావును మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, గాడేపల్లి రవి తదితరులు కూడా పరా మర్శించారు. గురవమ్మ చిత్రపటానికి నివాళుల ర్పించారు.

## ఆరు గ్యారంటీల అమలు పచ్చి అబద్ధం

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**
జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పలు గ్రామాల పర్యటనలో భాగంగా లక్ష్మీ ్మపూర్ గ్రామస్తులు రైతులు ప్రజలతో కాసేపు ముచ్చటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు పచ్చి అబద్ధం అని రైతులు ప్రజలే గుర్తించారని ఇది ప్రతిపక్షాల ఆరోపణ కాదని ప్రజల ఆవేదన అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు తీవ్ర అసహనంతో ఉన్నారని ఆరు గ్యారంటీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మి ఓటేసిన ప్రజలను నట్టేట ముంచిందని విమర్శించారు రైతు భరోసా సక్రమంగా రాలేదని రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదన్నారు ప్రజా పాలన పేరుతో ప్రజలను వంచిస్తూ ఇందిరమ్మ పాలన పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు 20 నెలల కాలంలో కొత్త పెన్షన్ లు ప్రారంభించలేదని తులం బంగారం ఊసే లేదన్నారు ఇచ్చిన హామీలు అమలు చెయ్యడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ల తెరిచి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని హామీలు నెరవేర్చువరకు ప్రజల పక్షాన అండగా ఉండి పోరాటం చేస్తామని పేర్కొన్నారు వారి వెంట రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయకులు హరీష్ నరేష్ గ్రామస్థులు ఉన్నారు